ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక పేజీలు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-68	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

బ్యాజువల్	249 సెం.మీ వరకు సెం.మీ.	రు 4-00
కంట్రాక్టు	260 సెం.మీ 12 నెలలకు	3-00
కంపెనీ టెండరు, బోర్డునోటీసులు		„ 5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ		రు. 4-00
ప్యానల్స్:	బ్యాజువల్	రు. 30/-
	కంట్రాక్టు 120 ప్యానల్స్ - 12 నెలలు	రు. 25/-

(సర్చార్జి 10% అదనం)
వివరాలకు:- అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

సంపుటి 12 : సంచిక 94 * సికిందరాబాద్ 4—1—1972 మంగళవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

బేషరతుగా ముజీబ్ విడుదలకు నిర్ణయం

కరాచీ బహిరంగ సభలో ప్రెసిడెంట్ భుట్టో ప్రకటన

నిర్బంధం తొలగించే ముందు కనీసం మరోసారి మాట్లాడనున్నట్టు వివరణ

న్యూఢిల్లీ, జనవరి 3 (పి.టి.ఐ., యు.ఎన్.ఐ)

షేక్ ముజీబుర్‌రహమాన్‌ను బేషరతుగా విడుదల చేస్తున్నట్లు ప్రెసిడెంట్ భుట్టో ప్రకటించారు.

భుట్టో కరాచీలో మాట్లాడుతున్న బహిరంగసభ షేక్ విడుదలకు ఏకకంఠంతో సమ్మతి తెలిపింది

భుట్టో తన నిర్ణయాన్ని ప్రకటించడానికి ముందు సభికుల నుద్దేశిస్తూ ముజీబ్ విడుదలకు ఏదో నష్టపోస్తారా అని అడిగారు. జనం ఏకకంఠంతో తమ సమ్మతి తెలిపారు అని రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

షేఖ్‌ను విడుదలచేయడంలో తన ప్రభుత్వం ప్రపంచాభిప్రాయాన్ని మన్నిస్తున్నదని భుట్టో అన్నారు.

అదేవిధంగా భారతదేశంకూడా ఆక్రమించుకున్న పాకిస్తానీ ప్రాంతాలను ఖాళీ చేయడంద్వారా ప్రపంచాభిప్రాయాన్ని ఆదరించగలదని ఆయన తన అభిప్రాయం ప్రకటించారు.

ముజీబ్‌ను ఎప్పుడు విడుదల చేసేదీ భుట్టో స్పష్టంగా చెప్పలేదు. ఇతడు కనీసం ఒక్కసారైనా సమగ్రంగా మాట్లాడిన తరువాత ఆయనను విడుదల చేస్తామని సూచనప్రాయంగా చెప్పారు.

బంగ్లాదేశ్ ప్రజల ఏకైక ప్రియతమ నాయకుడు బంగబంధు షేక్‌ముజీబుర్ రహమాన్‌ను బంగ్లాదేశ్‌పై పైనిక హింసాకాండ ప్రారంభమైనరోజు మార్చి 26న అరెస్టుచేసి పాకిస్తానికి తీసుకువెళ్ళి ఏకాంతంగా నిర్బంధించారు. భుట్టో పాక్ ప్రెసిడెంటుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయనను జైలునుండి తీసి గృహ నిర్బంధంలో ఉంచారు.

షేఖ్ అరెస్టు తర్వాత బాలాకాలందాకా ఆయన ఏమైనదీ ఎక్కడున్నదీ తెలియలేదు. ఆయనపై రహస్య విచారణ సాగించాలని యాహ్యాఖాన్ ఆజ్ఞలు జారీచేశారు. యాహ్యా యీ పత్రికాసమావేశాన్ని బహిష్కరించినది.

త్రిభుజపోరుకు బాధ్యుడుగా శ్రీ ఎ. కె. బ్రోహీని పైనిక పాలకవర్గం నియమించింది. అయితే నిర్బంధంలో ఉన్న శ్రీ ముజీబ్‌ను తలుపుతీయడానికి శ్రీబ్రోహీ సరకాటిస్తున్నారో లేదో తెలియదు

షేక్ ముజీబుర్ రహమాన్‌ను రెండు రోజులలో విడుదల చేస్తున్నట్టు భుట్టో చెప్పారని అమెరికన్ పత్రిక "ప్రెస్" ప్రకటించినవార్తను పాక్ ప్రభుత్వం నిస్సంకోచంగా ఖండించినది.

కరాచీలోని నిన్న జరిగిన పాక్ రాష్ట్ర గవర్నర్ల సమావేశంలో, షేఖ్ ముజీబ్ విడుదల విషయమై చర్చ జరగినట్టు భావిస్తున్నారు.

భుట్టో 80 సమిపాలసేవు ఉర్దూలో మాట్లాడుతూ, స్వతంత్రమైన లర్జానా పట్టణానికి మొదట వెళ్ళనున్నానని, ఆ తర్వాత రావల్పిండిలో షేక్ ముజీబ్‌ను కలుసుకొని చర్చలు కొనసాగించదలచుకున్నానని తెలిపారు. బేషరతుగా ఆయనను విడుదల చేస్తానని భుట్టో చెప్పారు.

భుట్టో ప్రసంగంలో షేక్ ముజీబ్‌ను "తూర్పు పాకిస్తాన్" నాయకుడినే వ్యవహరించారు.

యాహ్యాఖాన్ అనేక విషయాలను ప్రజలకు తెలియనివ్వకుండా దాచిపెట్టాడని భుట్టో విమర్శించారు.

భారతదేశంతో స్నేహంగా ఉండడానికి సంసిద్ధత ప్రకటిస్తూ, తన ప్రతిపాదనను భారతదేశం అంగీకరించినట్లయితే భారత నాయకులతో చర్చలకైనా రావడానికి విమానంలో బయలుదేరుతానని భుట్టో చెప్పినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించినది. ఆ దేశాలు దాదాపు సమస్యను పరిష్కరించుకున్నాయి. ఇరు దేశాల ప్రజలు పెట్టుబడిదారుల దుర్మార్గానికి గురయ్యారని భుట్టో అన్నారు.

జీవిత విశేషాలు

ప్రజలు అవ్యాయంగా 'బంగ్లాబంధు' అని వ్యవహరించే షేక్ ముజీబుర్ రహమాన్ తొమ్మిదినెలలపాటు నిర్బంధంలో గడిపారు. బంగ్లాదేశ్‌లో పశ్చిమపాకిస్తానీ సైన్యం దమనకాండ గత సంవత్సరం మార్చి 25వ తేదీ ప్రారంభమైన వెంటనే షేక్ ముజీబుర్ రహమాన్‌ను అరెస్టు చేశారు.

పదేళ్ళక్రిందట 25వ తేదీ షేక్ ముజీబుర్ రహమాన్ పుట్టినదినం. బంగ్లాదేశ్‌లో ఫరీద్‌పూర్ జిల్లాలోని తంగిపూర్ గ్రామములో ఆయన జన్మించారు. కలకత్తాలో విద్యాభ్యాసంచేసి పట్టభద్రుడైన వెంటనే ఆయన రాజకీయ రంగంలో ప్రవేశించారు. రాజకీయోద్యమంలో పాల్గొన్నందుకుగాను ప్రథమంగా 1938లో ఆయనను అరెస్టు చేశారు. అవిభక్త బెంగాల్ రాష్ట్రశాసన సభకు 1946 సంవత్సరంలో ఆయన ఎన్నికైనారు.

1947లో దేశవిభజన తర్వాత షేక్ ముజీబుర్ రహమాన్ ఢాకా యూనివర్సిటీలో న్యాయశాస్త్ర విద్యార్థిగా చేరారు. అయితే యూనివర్సిటి నాలుగవ తరగతి సిబ్బంది సమ్మె సందర్భంగా ఆయనను అరెస్టుచేసి, కళాశాలనుండి బహిష్కరించారు.

నాలుగేళ్ళ కారాగారవాసం తర్వాత 1954లో విడుదలైన షేక్ ముజీబుర్ రహమాన్ తూర్పు పాకిస్తాన్ అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. 1956లో తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీకి ఎన్నికై, ఫజలుల్‌హక్ మంత్రివర్గంలో

(మిగతా 2వ పేజీలో)

'ఉత్తర వియత్నామ్‌పై జరిపిన దాడులవల్ల ప్రయోజనం శూన్యం'

సప్తమ నౌకాదళ కైలట్ల ప్రకటన

అమెరికా సప్తమ నౌకాదళ నౌకయైన కోరల్ సీ నుండి, జనవరి 3 (ఎ. పి.)

ఉత్తర వియత్నామ్‌పై ఇటీవలే అమెరికా భారీయెత్తున విమాన దాడులు జరిపినా విమాన విధ్వంసక స్థావరాలను ధ్వంసం చేయలేకపోయినట్టు ఆ దాడులలో పాల్గొన్న అమెరికన్ నౌకాదళ విమానాల పైలట్లు చెప్పారు.

ఆ దాడులకు పూర్వం ఉన్నట్టుగానే ఆ స్థావరాలు ఇప్పటికీ ఉన్నాయని లెఫ్టినెంట్ కర్టిస్టూల్ చెప్పారు.

"దాడులు జరిగినందువల్ల వాటిల్లవలసిన నష్టం వాటిల్లనదనుకొను. ఇవి ఈదాడుల వల్ల రాజకీయ ఫలితాలేమైనా చేకూరి నయేమో తెలియదు" అనిఆయన అన్నారు.

'కోరల్‌సీ'పై కర్టిస్టూల్‌తోపాటుఆయన పైలట్‌గా ఉండి పంపిన ఎఫ్-4 ఫాంటమ్ విమానాన్ని గత గురువారంనాడు ఉత్తర వియత్నామ్‌లో కూల్చివేశారు. ఆయనను బైదీగా పట్టుకున్నారు.

ప్రస్తుతానికి సేనల ఉపసంహరణ ప్రసక్తే లేదు

జగజీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.ఎన్.ఐ)

పశ్చిమ సరిహద్దలనుండి ప్రస్తుతానికి సేనల ఉపసంహరణ ప్రసక్తేలేదని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు పార్లమెంటులో చెప్పారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో వెలిబుచ్చిన ప్రతిపాదనలు ఉపసంహరించుకొనే యోచన చేస్తున్నదా అని ఒక ఇంటర్వ్యూలో ప్రశ్నించగా, రక్షణమంత్రి పైవిధంగా స్పష్టీకరించారు. దేశ సరిహద్దల రక్షణకు పూర్తిగా అవసరమైనంత మేరకు ఉన్నామని ఆయన చెప్పారు.

హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా ఉండనివ్వడమే ప్రభుత్వ విధానమనీ, దీనిని అగ్రరాజ్యాలకూడా గుర్తించాలని శ్రీ జగజీవన్‌రామ్ మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రాష్ట్రంలో విస్తృతంగా పరిశ్రమల ఏర్పాటుకై ముఖ్యమంత్రి విజ్ఞప్తి

మద్రాస్, జనవరి 3 (పి.టి.ఐ.)

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను నెలకొల్పడానికై పారిశ్రామిక వేత్తలు పెద్ద పెట్టున ముందుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వి. వి. నరసింహారావు నేడు కోరారు.

ఆంధ్ర వాణిజ్యమండలి ఏర్పాటుచేసిన స్వాగత సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో కొత్తగా ఏర్పడబోయే పరిశ్రమలకు ప్రత్యేక పెట్టుబడులను కల్పించడం జరుగుతున్నదని పారిశ్రామికవేత్తలు అదనంగా మరికొన్ని సౌకర్యాలు కావాలని అంటున్నారని, సమంజసమైన సూచనలన్నిటినీ పరిశీలించడానికి ప్రభుత్వం సంకోచించదని తెలిపారు.

క్షీణతర పారిశ్రామికాభివృద్ధికై రాష్ట్రములో అన్ని అవకాశాలను కల్పించుతున్నామని హైదరాబాద్ నగరంలోను, పరిసరాలలోను కొత్త పరిశ్రమలు కొన్ని నెలకొస్తున్నాయని ఇతరప్రముఖంగా ఒక పద్ధతి ప్రకారం వీటిని ఏర్పాటు చేయడం లేదని పరిశ్రమలకు తగినంతగా పెట్టుబడులను సమకూర్చవలసి ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు. కేవలం ప్రభుత్వము బ్యాంకులు మాత్రమే పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించలేవని, వారు స్వయంగా ముందుకు వచ్చి పరిశ్రమలను నెలకొల్పాలని ఆయన అన్నారు.

సోమశిల ప్రాజెక్టునుగురించి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి ఆ ప్రాంతం ప్రజలు ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరలో చేపట్టాలని ఒత్తిడి తెస్తున్నారని ప్రభుత్వం త్వరలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకొనగలదని తెలిపారు.

ఇంగ్లీషువారు కాలువను గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఆంధ్ర తమిళనాడుల మధ్య ఈ కాలువ ఇలా మార్గం కాగలదని రెండు రాష్ట్రాలుకలసి ఈ కాలువను అభివృద్ధి పరచాలని శ్రీ నరసింహారావు సూచించారు.

రాష్ట్రంలోని టి. వి. ఎస్. గ్రూపు కంపెనీల మేనేజ్‌మెంట్ ఈ నగరంలో ముఖ్యమంత్రికి జాతీయ రక్షణనిధికోసం లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

వేలంలో 32 వేలు పలికిన హారం

మద్రాసు, జనవరి 3 (యు.ఎన్.ఐ)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నరసింహారావుకు ఇటీవల దొరకిన సన్మానసభలో వేసిన పూలమాలను జాతీయ రక్షణనిధికోసం వేలం చేయగా 32,000 రూపాయల మొత్తం లభించింది.

సన్మానసభను చలనచిత్ర రంగం ప్రముఖులు ఏర్పాటు చేశారు.

వేలంపాటలో పాల్గొన్నవారు-ప్రముఖనటి శ్రీమతి సావిత్రి.

త్రిపుర నుండి 11 లక్షల 86 వేల శరణార్థులు తిరుగు ప్రయాణం

అగర్తల, జనవరి 3 (యు.ఎన్.ఐ)

త్రిపురలోని మొత్తం 14 లక్షల 20వేల మంది బంగ్లా శరణార్థులలోను 11 లక్షల 86 వేల మంది తమ స్వగృహాలకు బయలుదేరి వెళ్లినట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

పి. సి. సి. నాయకులు ఢిల్లీకి పయనం

హైదరాబాద్, జనవరి 3 (యు.ఎన్.ఐ)

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘం అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అస్కారియల్, ఉపాధ్యక్షుడు శ్రీ ఇ. అంజయ్య నేడు ఢిల్లీకి బైలెక్కి వెళ్ళారు. అభ్యర్థుల ఎంపిక విషయమై వారు కాంగ్రెస్ అధ్యక్షునితోనూ, ప్రధానితోనూ చర్చిస్తారు.

ఆసియా దేశాలు ఐక్యం కావాలని ఇందిర సూచన

ఢాకా, జనవరి 3 (యు.ఎన్.ఐ)

ఆసియాఖండంలోని దేశాలు యితరుల సహకారం ద్వారా కన్నా పరస్పరమైనట్టి ఆసియాను సంఘటిత శక్తిగా రూపొందించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు సూచించారు.

ఢాకా బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రధాని, ఆసియా దేశాలమధ్య కలహాల వల్ల ఏ సమస్యకూడా పరిష్కారం కాదని అన్నారు. పరస్పర కలహాల వల్ల ఆసియా దేశాల సమష్టిపరమైతత్వం ఏలోటిలాభం ఉండబోదనే విషయాన్ని చైనా, పాకిస్తాన్ గ్రహించాలని ఆమె చెప్పారు.

ఆసియాదేశాలు శక్తివంతంగా రూపొందడం అగ్రరాజ్యాలకు యిష్టంలేదనీ, అందువల్లనే వీటికలు కల్పించి కలహాన పరచడానికి యత్నిస్తున్నాయనీ, ఈ సత్యాన్ని ఆసియాదేశాల నాయకులు గుర్తించాలని శ్రీమతి గాంధీ చెప్పారు.

దొంగరవాణా చేస్తున్న 400 బస్తాల బియ్యం పోలీసుల స్వాధీనం

హైదరాబాద్, జనవరి 3 (పి.టి.ఐ)

మద్రాసునుకి బియ్యంతొంగరవాణా చేస్తున్న మూడు లారీలను గత బుధ, ఆదివారం నాడు విజిలెన్సు విభాగంవారుపట్టుకున్నట్టు పోలీసు సూపరింటెండెంటు (విజిలెన్సు విభాగం) శ్రీ జి. గిరినాథరావు నేడక్కడి తెలియజేసారు.

నెల్లూరుజిల్లా బీమునిపట్నంవద్ద నాలుగు వందల బియ్యం బస్తాలతో వెళ్ళుచున్న ఈ లారీలను పట్టుకున్నట్టు ఆయన చెప్పారు.

బియ్యం అక్రమరవాణాతో సంబంధం ఉన్న అనుగరు వ్యక్తులను ఈ సందర్భంలో అరెస్టు చేసినట్టు ఆయనచెప్పారు.

అస్పృశ్యత చట్టం అమలుకు కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 3 (పి.టి.ఐ)

అస్పృశ్యతా నిర్మూలనచట్టం నిబంధనలను సమర్థంగా అమలు ఆచరణకై తోడ్పడే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అరుగురు సభ్యులతో ఒక కమిటిని ఏర్పాటు చేసినది.

విద్యాశాఖ అధ్యక్షులుగాకల ఈ కమిటిలో హోం సెక్రటరీ, వాణిజ్య సంక్షేమ డైరెక్టర్, ఐ. జి. సి. సాంఘిక సంక్షేమ డైరెక్టరేట్ పబ్లిసిటి ఆఫీసర్ గానవ సభ్యుడు ఎం. ఆర్. శ్యామరావు (ఆసంతార సభ్యుడు ఉన్నారు.

ధాకా నగరంలో ఆనందోత్సాహాలు

న్యూఢిల్లీ, జనవరి 3

"బంగ్లాబంధు" షేక్‌ముజీబుర్ రహమాన్‌ను బేషరతుగా విడుదల చేయనున్నట్టు ప్రెసిడెంట్ భుట్టో రావల్పిండిలో చేసిన ప్రకటనవల్ల పెద్ద నగరాలలో నాయకులు పార్టం తెలియజేశారు.

ఢాకా నగరవీధులలో ప్రజలు ఆనందోత్సాహాలతో నృత్యం చేశారని యు.పి.ఐ. వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

"జయబంగ్లా" "ముజీబ్ జిందాబాద్" అని హర్షాతిరేకంతో ప్రజలు నినాదాలు చేశారు.

ముక్తివాహిని గెరిల్లాలు, పోలీసులు సంతోషంతో గాలిలోకి తుపాకులు పేల్చారు.

లండన్‌లో విదేశాంగమంత్రిత్వశాఖ ప్రకటన ఒకరు హర్షం తెలియజేస్తూ, ముజీబ్‌ను విడుదలచేయవలసిందిగా ఆ మధ్య కొన్ని నెలల నుండి పాకిస్తానీపాలకులకు చెబుతూ వచ్చామన్నారు.

ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్, కలకత్తాలోని బంగ్లాదేశ్ వ్యవహారాల యాడిపతి శ్రీ హుసేన్ అలీ, నలోందియ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నరు, వివిధ పార్టీలనాయకులూ హర్షం ప్రకటనలు చేశారు.

ముజీబ్‌ను విడుదల చేస్తారన్న వార్త తెలియగానే ఢాకా నగరంలోని వివిధ ప్రాంతాలనుండి జనం తండోపతండాలుగా ముజీబ్ నివాసగృహం ఉన్న రోడ్డుమీదికి వెళ్లి ముక్తి గతిని అభినందించారు.

షేఖ్ ముజీబ్ యు.ఎన్.ఐ విశేషరీతిలో మాట్లాడుతూ భారత దేశానికి, సోవియట్ యూనియన్‌కు తమ కృతజ్ఞత తెలియజేశారు.

అప్పుడే ప్రార్థన ముగించుకుని వెలుపలికి వచ్చిన బేగమ్ ముజీబ్‌కు ఈ వార్త తప్పకుండానే ఆమె కళ్ళవెంట ఆనందబాష్పాలురాలాయి.

"ముజీబ్‌ను పాకిస్తానీ సైనికులు బలవంతంగా తీసుకువెళ్ళినప్పుడు ఇంటిలో ఒక్కతనే ఉన్నాను. ఈ రోజు మీరంతా ఉండడం సంతోషంగా ఉంది" అని ఆమె అన్నారు.

అన్నిరాష్ట్రాలలో సుస్థిర ప్రభుత్వాలకై కాంగ్రెస్ కృషి

పార్టీకార్యకర్తలకు ప్రధాని ఇందిర ఉద్బోధ

ఢిల్లీ, జనవరి 3 (యు.ఎన్.ఐ)

కాంగ్రెస్‌వాదులు రానున్న ఎన్నికలను సంఘటితంగా ఎదుర్కోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడక్కడి పార్టీ కార్యకర్తల సమావేశంలో ఉద్బోధించారు.

భారతదేశం విశ్వసించిన విధానాలకు విరుద్ధంగా కలహాలకు పిలుపు ప్రతిరాష్ట్రంలోను సుస్థిర ప్రభుత్వం ఏర్పడేటట్టుచూడడం పార్టీ లక్ష్యంగా ఉండాలని ఆమె చెప్పారు.

మన సైనికులపై పాక్ కాల్పులలో ఒకరిమృతి

పిరోజ్‌పూర్, జనవరి 3 (యు.ఎన్.ఐ)

బాపాసింగ్, రాతేవాలా అనే రెండు గ్రామాలపై పాకిస్తానీ సైనికులు యుద్ధవిరమణను ఉల్లంఘించి కాల్పులు జరపగా మన సైనికులలో ఒకరు మరణించారు.

పార్టీటికెట్లలో మూడవ వంతు యువకులకు ఇవ్వాలని అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 3

అసెంబ్లీ, పార్లమెంటుకు జరగనున్న పార్టీ టికెట్లలో మూడవ వంతును యువకులైన పార్టీ కార్యకర్తలకు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

స్వామి రామానంద తీర్థ తీవ్ర అస్వస్థత

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 3

ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న స్వామి రామానందతీర్థ ఆరోగ్యస్థితి క్షీణిస్తున్నట్టు తెలియవస్తోంది. నిన్న ఆయనకు తీవ్ర మూర్ఛరోగం పరిణమించినదనీ, నేడు స్వల్పంగా మెదడుదెబ్బ తగులుతున్నారు. రక్తపోటు, మూత్రకోశ సంబంధమైన వ్యాధులతో స్వామీజీ అస్వస్థులైనారు.

80 స్థానాలకు స్వతంత్ర పార్టీ, 100 స్థానాలకు జనసంఘ్ పోటీ

విజయవాడ, జనవరి 3 (యు.ఎన్.ఐ)

ఆంధ్రప్రదేశ్ విధానసభ ఎన్నికలలో స్వతంత్రపార్టీ 80-90 స్థానాలకు పోటీ చేస్తుందని పార్టీనాయకుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేడిక్కడ విలేకరులతో చెప్పారు.

జనసంఘ్ సుమారు వందస్థానాలకు పోటీచేస్తుంది. రాష్ట్ర పార్టీమేనిఫెస్టో నేడు రాజమండ్రిలోసమావేశమై రేపు విడుదల అవుతుందని పార్టీ అభ్యర్థులను నిర్ణయించినది.

చమురుశుద్ధి కార్మాగార స్థానంలో తోడ్పాటుకు ఇరాక్ సంసిద్ధత

న్యూఢిల్లీ, జనవరి 3 (పి.టి.ఐ)

భారతదేశంలో చమురుశుద్ధికర్మాగారం నెలకొల్పేందుకు కొత్త ఆర్థిక సహాయాన్ని అందజేయగలనని ఇరాక్ తెలియజేసింది. నగుమేరి క్రూడాయిల్‌నుకూడా సరఫరాచేస్తానని ఇరాక్ పేర్కొన్నది.

భారతదేశానికి క్రూడాయిల్ సరఫరా విషయమై చర్చలు జరిపే నిమిత్తం గత వారం ఇరాక్‌లో పర్యటించిన భారత ఇన్నాతాధికారసంఘానికి ఇరాక్ ప్రభుత్వం ఈ విషయం తెలియజేసింది.

భారతదేశానికి 10 లక్షల టన్నుల క్రూడాయిల్ అమ్మగలనని ఇరాక్ ఇదివరకే తెలియజేసింది. ఈ మొత్తాన్ని దశలవారీగా పెంచేందుకు ఇరాక్ గత వారం జరిగిన చర్చలలో అంగీకరించింది.

అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి మరో 75 కోట్లు వచ్చే అవకాశం

వాషింగ్టన్, జనవరి 3

అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి పొందుతున్న కోటాకు అదనంగా కల్పించిన ప్రత్యేక హక్కుల ద్వారా భారతదేశానికి 75 కోట్ల 73 లక్షల రూపాయల మొత్తం లభిస్తుంది.

సర్టిఫికెట్లు అక్రమంగా సృష్టించే ముఠా అరెస్టు

హైదరాబాద్, జనవరి 3 (పి.టి.ఐ)

అక్రమంగా హెచ్.ఎస్.సి. సర్టిఫికెట్లు సృష్టించే ఒక ముఠాలోని ముగ్గురు వ్యక్తులను ఆ ముఠా నాయకుడు మహమ్మద్‌తోసహా సగర నేరపరిశోధనశాఖ అధికారులు నేడు అరెస్టు చేశారు.

గత జూలైలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో ఒక అభ్యర్థి ఇచ్చిన హెచ్.ఎస్.సి సర్టిఫికెట్ అక్రమంగా సృష్టించినదని ఎక్స్ఛేంజి అధికారులకు అనుమానంకలగడంవల్ల దానిని గూఢచార శాఖ దర్యాప్తునకు అందజేయగా పైముఠాను గురించిన సమాచారం తెలిసిందని పోలీసుశాఖ అధికార ప్రతినిధి నేడు చెప్పారు.

ఈ అక్రమ సర్టిఫికెట్ల సృష్టి కార్యక్రమాన్ని ఒక ముఠా కొనసాగిస్తున్నదనీ, వారివద్ద నుండి సర్టిఫికెట్ల మిమియోయింపు బ్లాంకు సర్టిఫికెట్ల హెచ్.ఎస్.సి. రబ్బరు స్టాంపులు అధికార సంతకాలతో స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు.

హైకో ఫ్యాబ్రిక్స్
పొంగల్ (సంక్రాంతి) పండుగ
స్వర్ణావకాశం
ది 4-1.72 నుండి ది. 14-1-72 వరకు
10% ప్రభుత్వ ప్రత్యేక రిబేటు
మా అన్ని హైకో ఫ్యాబ్రిక్స్ విక్రయ శాలలలో
మరియు
1 2 4 487 రాంగోపాల్ పేట సికింద్రాబాదు
2 8/81 స్టేషన్‌రోడ్, వరంగల్.
3 హైకో ఫ్యాబ్రిక్స్ విక్రయశాల గవర్నర్ పేట, విజయవాడ
నెం 2లో తగ్గింపు కౌంటర్లలో 20% నుండి 50% వరకు తగ్గింపుతోపాటు 10% రిబేటుకూడా యివ్వబడును
హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్,
నారాయణగూడ, హైదరాబాదు-29. అం. ప్ర.

పంచాంగం

మంగళవారం, జనవరి 4

స్వస్తిశ్రీ చాంద్రమాన విరోధికృత్‌నామ సంవత్సర పుష్య శుక్ల దవితి రాత్రి గం. 12–14 నిల వరకు. తదుపరి పంచమి ఆశ్లేష ఉదయం గం. 8-48 నిల వరకు. తరాత మఘ. వ్యర్జం రాత్రి గం. 9-41 నిల నుండి 11-28 నిల వరకు, దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, క్షౌరాలంగనం అంత విషయములకూ, గృహారంభయందు మార్పులకూ, వ్యాపార సంబంధవిషయములకూ శుభము.

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు, భూములు కొనుగోలుచేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, బహిరంగసభలకూ శుభము.

వ్యాపారరంగం:- వెండి బంగారములు, స్టాకులు, పేర్లధరణగ్గును. మానెలా మానిగింజలు, ప్రత్తి, జనవరి యధాతథముగా నుండును.

ఆంధ్రభూమి

మంగళవారం, 4 జనవరి 1972

లోపించిన ఘనతకు యోగ్యతాపత్రం

త్రిసాధారణ పరిస్థితుల ప్రమాదాన్ని దేశం ఎదుర్కొంటున్నవేళ, అలవాటు ప్రకారం ధరలు పెంచి జీవనావసర వస్తువులను ప్రజలకు లభ్యంకాకుండా దాచిపెట్టి, బ్లాక్ మార్కెటుచేసే వర్గాలు కూడా, నిన్నటి యుద్ధంలో అటువంటి నమ్మ వ్యతిరేక చర్యలకు దూరంగాఉంటూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి జాతీయైకమత్యానికి తోడ్పడ్డాయని ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు:- ఢిల్లీలో మొన్న ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ. సంతృప్తి వ్యక్తీకరించారు

వర్తక వాణిజ్య వర్గాలకు ప్రధాని యిచ్చిన యోగ్యతాపత్రం సామాన్య జనావళికి ఆశ్చర్యం కలిగిస్తుంది:- దేశంలోని సమస్త వర్గాలవారూ ఎనలేని బకమత్యాన్ని ప్రదర్శించారన్నారు ప్రధాని:- అనతవరకూ నిజం:- స్వతంత్ర బాంగ్లాదేశ్ అవతరణ యిష్టంలేని వారు కొందరున్నారనే బహిరంగరహస్యం ప్రభుత్వానికితెలుసును:- అలాంటి వాళ్లు కూడా, కుతకతలాడే తమ ఆగ్రహాన్ని లోలోపల అణచిపెట్టుకుని, పైకి చిరునవ్వుతూ ప్రభుత్వచర్యను బలపర్చారు:- గాలిబాటం తెలుసుకుని గడుసుగా వ్యవహరించారు:- అలాంటి మానసిక రుగ్మతపీడితులను విన్నరిస్తే, జాతీయైకమత్యం రాశీభూతమైనదా అన్నట్లు ప్రజలు సంఘటితమైనారు:- మూర్తీభవించిన భారతదేశమే శ్రీమతి గాంధీయని నిఖిలప్రపంచానికీ రుజువు చేశారు.

వర్తక వాణిజ్య రంగాల వారందరూ "జీరలేని" దేశాభిమానాన్ని నిండుగా ప్రకటించారు:- నిజానికి వారి దేశాభిమానాన్ని ప్రత్యేకంగా పేర్కొనవలసిన అగత్యంలేదు:- వారూ భారతీయులే:- దేశభక్తిలో వర్గ విభజన, ఎక్కువ తక్కువల ప్రసక్తేమీ తలంతవ్యం కావు.

అసాధారణ సమయంలో దేశభక్తి వెల్లివిరియడం అనివార్యం:- అందరి అనుస్పందనలూ ఒకే విధంగా ఉంటాయి

ప్రస్తావనాంశం దేశాభిమానం కాదు:- నిండైన దేశభక్తి ప్రదర్శిస్తూనే. ప్రభుత్వానికి అండగా నిలుస్తూనే అధిక ధనార్జన వ్యామోహాన్ని ప్రదర్శించవచ్చును:- వర్తక వాణిజ్య వర్గాలవారు ధరలు పెంచలేదనీ. నరుకు దాచిపెట్టలేదనీ. బ్లాక్‌మార్కెట్ చెయ్యలేదనీ, ప్రధాని అన్నారు.

దేశంలో ఏ ప్రాంతం గురించి శ్రీమతి గాంధీ మాటాడారు:- బహుశా యుద్ధం జరిగిన సరిహద్దు ప్రదేశాలు కావచ్చును:- అక్కడి జీవన విధానం:- సాంఘిక వాతావరణమూ, భిన్నంగాఉంటాయి:- అనుక్షణ ప్రమాదాన్ని అందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలి:- వర్తక, వాణిజ్య వర్గాలవారు ఏ మాత్రం అవినీతిని ప్రదర్శించినా వెంటనే ప్రజాగ్రహానికి గురి అవుతారు:- అంతేకాక, ప్రమాదభరిత వాతావరణంలో, మానవుడిలోని అల్పప్రలోభాలు చాలా భాగం హరిస్తాయి:- పరస్పర సహకారం అనివార్యమవుతుంది

యుద్ధరంగాలకు దూరంగా ఉన్న ప్రాంతాలలో పరిస్థితులు వేరుగా ఉంటాయి:- నిండైన దేశభక్తీ, అక్రమధనార్జన ప్రలోభాలు హృదయంలో రెండూ చోటు చేసుకుంటాయి.

దేశంలోని అత్యధిక ప్రాంతాలలో అనూచానం ధరలు పెరిగాయి:- బియ్యం, కిరోసిన్. వంటి పదార్థాలకుకొంతఎర్పడింది:- బ్లాక్ మార్కెట్ ప్రారంభమైంది:- ప్రభుత్వం పెచ్చరికలు విఫలమైనాయి:- మార్కెట్‌లో నరుకు మాయమవడం ఆరంభమైంది.

ఐతే- తగిన ఏర్పాటులన్నీ చేసుకుని, ప్రజాసామాన్యాన్ని పీడించే ప్రక్రియలు చెలరేగడానికి వర్తక వాణిజ్య వర్గాల వారికి వ్యవధి లాలేదు:- అకస్మాత్‌గా ఆరంభమైన యుద్ధం. కేవలం పద్నాలుగు రోజులు మాత్రమే కొనసాగింది:- మెరుపువలె వచ్చింది అంతలోనే అగిపోయింది.

యుద్ధమేఘాలు క్రమ్ముకుంటున్నాయని దేశంలోని ప్రజలందరితోపాటు వర్తక వాణిజ్య వర్గాల వారికీ తెలుసును:- ఏదో ఒకనాడు సాయుధ సంఘర్షణ తప్పదని తెలియనిదెవరికి:- మాసాలు గడిచాయి:- యుద్ధం రాలేదు:- అసలు వస్తుందా - కేంద్రప్రభుత్వం ప్రదర్శించిన ఓర్మిని పాకిస్తాన్‌తోపాటు మనదేశంలోని పెక్కు వర్గాలు కూడా అపార్థం చేసుకున్నాయి

కోటిమంది శరణార్థుల పోషణ భారాన్ని దేశం యింకా ఎంతకాలం భరించాలి:- దైనందిన వర్గాల భారందరూ అనంతృప్తి వ్యక్తపరిచారు:- శ్రీమతి ఇందిరాగాంధీ రాజ్యరంగ్రత చాతుర్యాన్ని అపార్థం చేసుకున్నారు:- ప్రధాని ఒకవంక ఓర్మివహిస్తూనే యింకొక వంక భావి పరిణామాలన్నింటినీ అంచనావేసి పాకిస్తాన్ దాడిని ఎదుర్కొని అత్యంత స్వల్ప సమయంలో అఖండ విజయాన్ని సాధించి వ్యూహాలతో సర్వసన్నద్ధంగా ఉన్నారని ఎవరూ ఊహించలేకపోయారు: రక్షణదళాల అధిపతులకూ, కేంద్రంలో ముఖ్యులకూ మినహా, తక్కిన వారికి మన రక్షణ దళాలు యింతటి అజేయశక్తి సంతరించుకున్నాయని తెలియదు:- అమెరికా, బ్రిటన్, వంటి యుద్ధతంత్ర నిపుణుల అంచనాలనే మన రక్షణ దళాల అధిపతులు పీడసైనికులూ తారుమారు చేశారు.

అనుపమమైన వర్తక వాణిజ్య వర్గాల వారికి వ్యవధి ఒక్కటే లేదు:- ఐనా, దొరికిన స్వల్ప అవకాశంలోనే యథాశక్తి అధిక లాభాలార్జించారు:- ఇంకొంత కాలం సంఘర్షణ కొనసాగితే వారి సంఘ వ్యతిరేక ప్రవర్తన స్పష్టంగా బైటపడేది:- వారి దేశభక్తికి ధన్యవాదాలు:- ఐతే వర్తక వ్యాపారాలు సీతినిజాయితీతో కొనసాగించారనేం పూర్తిగా సత్యదూరం:- వారి మన స్తత్వంలో మార్పు యీషణ్మాత్రమూ రాలేదు

వివణిపీడిలో అంతగా వైపరీత్యాలు జరగలేదంటే యితరేతర కారణాలు సైతం చాలా ఉన్నాయి:- జీవనావసర వస్తువుల ధరల అధిక్యం సంఘర్షణకు పూర్వమే తారాపథాన్నంటింది:- దుర్భర స్థాయిని ఎన్నడో చేరుకుంది:- ఒక్కసారిగా యింకా పెంచడం గొడవలకు దారితీస్తుందని వివణి పీడికి తెలుసును:- వినియోగవస్తువుల ఉత్పత్తి కొరతలేదు:- బాలినన్ని ఆహార ధాన్యాలున్నాయి:- చక్కెరకు లోటులేదు:- ఐనప్పటికీ చక్కెర ధర అమానుషంగా పెరిగింది:- ప్రభుత్వం హెచ్చరికలను వివణిపీడి జాతరు చెయ్యదు: నెదిరించడం మినహా తీవ్ర చర్యలు తీసుకునే సంకల్పం ప్రభుత్వానికి లేదని వాణిజ్య రంగానికి విశ్వసనీయంగా తెలుసును:- సంవత్సరాల తరబడి యథేచ్ఛగా కొనసాగుతున్న బ్లాక్ మార్కెట్. అధిక ధరలూ, నరుకుల దాచిపేత, రెండువారాల యుద్ధసమయంలో యింకా తీవ్ర ధృతిని అందుకోలేదంటే, అంత వరకూ యథార్థం:- ధృతి హెచ్చకపోవడమే గొప్ప సుగుణమను కుంటే అది వేరే విషయం:- సంఘ వ్యతిరేక ప్రవర్తనకు పూర్తిగా స్వస్తిచెపితే అవశ్యం యోగ్యతా పత్రాన్ని యివ్వడం సముచితం:- వివణిపీడిలో సాంఘిక, చైతన్యం, బాధ్యతా నవనవోన్మేషంగా వికసించాయని సంతోషించవచ్చును:- లేని సుగుణాలున్నాయంటూ జాఘిస్తే. సాంఘిక చైతన్యరహితులను నిష్కారణంగా ప్రోత్సహించినట్లవుతుంది.

ముజీబ్ విడుదల

(1వ పేజీ తరువాయి)

శత్రువైంది. అయితే కొద్ది రోజులకే మంత్రివర్గం రద్దయి, గవర్నర్ పాలన ప్రారంభం కాగా, షేక్ ముజీబుర్ రహమాన్‌ను ఉరెస్తు లేదు. జైలులో మర్యాదలు చేత గొట్టినట్టు ఆయనపై తన్నిన అభియోగం చివరకు నిరాధారమని రుజువైనది.

1969 జూలైలో కొత్త రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా ఎన్నికైన షేక్ ముజీబుర్ రహమాన్, అతావుర్ రహమాన్ ఖాన్ మిశ్రమ ప్రభుత్వంలో మంత్రి పదవి స్వీకరించారు.

శాంతి మహానభల సందర్భంగా ఆయన 1952లో చైనా సందర్శించారు. 1957లో బ్రిటన్, అమెరికాలో పర్యటించారు. పొద్దు మంత్రి ప్రతినిధివర్గం నాయకుడుగా రెండవసారి 1967లో చైనా సందర్శించారు.

1968 అక్టోబర్ 25 న పాకిస్తాన్ అంతటా సైనికపాలనం ప్రకటించిన దరిమిలా, షేక్ ముజీబుర్‌రహమాన్‌పై అధికార దుర్వినియోగ ఆరోపణలు చేశారు ఎన్నికలలో పోటీచేయడానికి అర్హతలేదని ప్రకటించారు.

షేక్ ముజీబుర్‌రహమాన్ 1964లో అవామీలీగ్‌ను పునరుద్ధరించి, ప్రజలకు ప్రజాస్వామిక హక్కుల సాధనకోసం నిరంతరం కృషి సాగించారు.

1970 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికలలో నేషనల్ అసెంబ్లీలోను, రాష్ట్రాలకు సంబంధించిన సభలోను అవామీలీగ్‌కు పూర్తి మెజారిటి లభించింది. అయితే ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ప్రజాప్రతినిధులకు అధికారం అప్పగించడానికి బదులు షేక్‌ముజీబుర్ రహమాన్, జుల్. ఎ. భుట్టోలతో చర్చలు ప్రారంభించారు. ప్రభుత్వపైపరికి నిరసనగా షేక్ ముజీబుర్‌రహమాన్ 1970 మార్చిలో ప్రారంభించిన సహాయనిరాకరణోద్యమం బంగ్లాదేశ్ స్వాతంత్ర్యోద్యమ రూపం దాల్చింది.

సింప్సన్ కార్మికులసమ్మెపై డి.ఎం.కె, కాంగ్రెస్ పార్టీలమధ్య విభేదాలు

మద్రాస్, జనవరి 3 (యు.ఎన్.ఐ)

పొత్తుకుదుర్చుకొని ఎన్నికలలో గెలిచిన అధికార కాంగ్రెస్-ద్రవిడ మున్నేత్ర కజగం నెయ్యం సింప్సన్ కంపెనీ పరిశ్రమల కార్మికుల సమ్మెను పురస్కరించుకొని నిష్పక్షపాతయత్నం మానివరస్పరంపమర్థకు ప్రతిపక్షమర్థకు పూనుకుంటున్నారు.

సింప్సన్ కార్మికులలో డి. యం. కె. అనుకరులు యునియన్‌లో సభ్యులుకాని ఇతర కార్మికులు కన్నున, కేంద్రమంత్రులు శ్రీ మోహన్‌కుమారమంగళం, శ్రీ సి. సుబ్రహ్మణ్యం జలవర డం ఈ పరిస్థితిని చూస్తూ సమపాలిమొనంగా చేతులుముడుచుకొనిచూస్తూండడానికి మోహనకుమారమంగళం సమ్మె చేస్తున్న కార్మికులసభలో ప్రకటించడాని రాష్ట్రానికి సంబంధించిన వ్యవహారాల్లో కేంద్రమంత్రి జోక్యంకలగడం తేనుకుంటున్న, జోక్యంగా భావించిముఖ్యమంత్రి కరుణానిధిదీనికి అభేదభావాలుపక్షంతో ఈ విభేదాలు చిలికిచిలికి గాలివానగా మారవచ్చు.

ఇలాంటి పరిస్థితి ఏనిలో తెలుసుకోకుండా కేంద్రమంత్రులు ఈ విధంగా రాష్ట్ర వ్యవహారాలలో జోక్యం తేసుకొని ఇష్టంవచ్చినట్టుగా మాట్లాడడం వారివంటి గౌరవం కలిగిన కార్మికులందని శ్రీ కరుణానిధి అన్నారు.

ఇది ఇలా ఉండగా కార్మికులలో సమ్మె తేస్తున్న వర్గాన్ని సమర్థించడానికంటూ ఇయలకిన కాంగ్రెస్ వాదులు ఈరీంపు లోని వారు అన్నులపై రాళ్ళువిసరడంవంటి విధ్వంసక చర్యలకు పూనుకోవడం నగరంలో అమలులో ఉన్న నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఊరేగింపు ఇదువరంగా ఈ ఊరేగింపునకునాయకత్వంకాంగ్రెస్ జయకుడు పార్థసారథి సమ్మెరు శ్రీ ఎన్. రాధాకృష్ణన్‌తోసహా 181 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అంతకు ముందు ఊరేగింపుపై పోలీసులు లాఠీచార్జి చేశారు. ఊరేగింపులోని వారు రువ్విన రాళ్ల ఎగిరి డజను మందిపోలీసులు గాయపడ్డారనీ, ఎంతగా పాచ రంచినా కదిలిపోనందువల్ల లాఠీచార్జిచేయవలసినదనీ పోలీసు అధికారి ఒకరు వివరించారు.

కాంగ్రెస్ నాయకులు కేవలం తమపార్టీ లాభంకోసం ఇతరులను నిందిస్తున్నవ్యక్తి తన వర్గీయులలధిష్ఠాన నిర్ణయం గైకొనే హక్కు డి. ఎం. కె.కు కూడా కలదనీ చేతులు ముడుచుకొని కూర్చోమని చెప్పరింపే ఈ నాయకులు వారి రాజకీయ పార్టీలు కావేరినదీజలాల పంపకం విషయంలో సేలమ్ ఉక్కు ఫ్యాక్టరీ యేర్పాటు విషయంలో ఉద్యోగాలు కోల్పోయిన కాల్ ఫ్యాక్టరీ కార్మికుల విషయంలో చేస్తున్న లేమిటో ప్రజలు గమనిస్తున్నారనీ. న్యాయంగా శ్రీకరుణానిధిగారు ఉన్నప్పుడు ఇండియన్ ఎయిర్‌లైన్స్‌ను ఎంతకాలం లాకౌట్‌లో ఉంచినదీ కూడా ప్రజలు ఇంత త్వరగా మరచిపోలేరని శ్రీ కరుణానిధి అన్నారు.

టీచర్లందరు ఒకే సంఘంలో చేరాలని సలహా

హైదరాబాద్, జనవరి 3 (పి. ఎన్. ఎస్)

ఉపాధ్యాయులందరు కలసి ఒకే సంఘాన్ని ఏర్పాటుచేసుకొని దానిలో తమ ఇబ్బందులను ఒకే సంఘం ద్వారా ప్రభుత్వానికి నివేదించిన పక్షంలో ఈ సమస్యల పరిష్కారం సులభమవుతుందని విద్యాశాఖ మాజీ డైరెక్టర్ శ్రీ ప్రభాకరరెడ్డి సూచించారు.

రాష్ట్రోపాధ్యాయసంఘం పక్షాన మహబూబియా కాలేజ్ జూనియర్ కాలేజీ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటయిన సభలో పాల్గొన్న సన్మానానికి సమాధానమిస్తూ శ్రీ ప్రభాకరరెడ్డి పై విధంగా సూచించారు.

ఇంటర్ మీడియట్ కోర్సు పరిచయం చేయడానికి జూనియర్ కృషి చేశానని, ప్రీయూనివర్సిటీ కోర్సును వదలకోవడానికి ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు ఈ పునర్వ్యవస్థీకరణను తీవ్రంగా వ్యతిరేకించారనీ ఇంతగా ప్రతిపాదన ఉన్నప్పటికీ కష్టపడి ఈ పునర్వ్యవస్థీకరణ కార్యక్రమాన్ని పూర్తి చేశాననీ శ్రీ ప్రభాకరరెడ్డి చెప్పారు.

సూర్యనంగా డైరెక్టర్ పదవిని చేపట్టిన శ్రీరామచంద్రన్ కూడా ఈ సభలో ప్రసంగించారు.

సంఘం కార్యదర్శి శ్రీ రామనుబ్బారావు రక్షణనిధికి విరాళంగా సంఘం పక్షాన వేయిరూపాయలు పదిహేడు రూపాయలు చెక్కును సమర్పించారు.

రేపు తేదీనుండి ప్రజాసమితి సభలు

హైదరాబాద్, జనవరి 3

ఈ నెల 7వ తేదీ 9వ తేదీ రెండు రోజులు రామకోటిలోని బిరోజనిదేవి హాలులో ప్రజాసమితి మహానభలు శ్రీ టి. దామోదరాయణెల్లు అధ్యక్షతన జరుగుతాయి.

ఈ మహానభల నిర్వహణకు అధ్యాపక శ్రీ జి. రాయలంగారు అధ్యక్షులుగా శ్రీయుతులు కిలారిసింగ్ లక్ష్మీ, జి. వి. నర్సింహారావు, జి. ఎం. అంజయ్య, గొరీశంకర్, ఎన్. నరసింహారెడ్డి ప్రభృతులు సభ్యులుగా ఒక స్వాగత సంఘం ఏర్పడింది.

రాజస్థాన్‌లో 125 అసెంబ్లీ స్థానాలకు జనసంఘ్ పోటీ

జైపూర్, జనవరి 3 (పి.టి.ఐ.)

రాజస్థాన్ విధానసభలోని 184 స్థానాలలోనూ 125 స్థానాలకు భారతీయ జనసంఘం అభ్యర్థులను పోటీకి నిలబెట్టాలని నిర్ణయించిందని సంఘం రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ జి. పి. మాథూర్ నేడు తెలియజేశారు.

పత్రికా ప్రతినిధులకిచ్చిన ప్రశ్నలకు శ్రీ మాథుర్ సమాధానమిస్తూ ఎన్నికల పర్యటనలో జనసంఘం అంతవరకూ ఏ రాజకీయపార్టీతోనూ సంప్రదింపులు జరపలేదని చెప్పారు.

ప్రసిద్ధ ఖజర్నలిస్టు నరసింహాన్ మృతి

బెంగుళూరు, జనవరి 3 (యు.ఎన్.ఐ.పి.టి.ఐ)

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ బెంగుళూరు సంచిక అసిస్టెంట్ ఎడిటర్ శ్రీ ఎన్. నరసింహాన్ నేడు ఉదయం మద్రాసులో ఒక ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో మృతి చెందారు.

ఆయన వయసు 48 సంవత్సరాలు. ఆయనకు భార్య, నృత్యమాతఉన్నారు.

అసెంబ్లీ స్థానాలలో స్వాతంత్ర్య యోధులకు సముచిత ప్రాతినిధ్యం

రాష్ట్ర కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీకి తిమ్మారెడ్డి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3

రాష్ట్రీ అధికార కాంగ్రెస్ కమిటీ ఎట్లా పనిచేసేది పరిశీలించడం అధికారుల స్థితిపరిధి తరా ఉనే పార్టీకాగలదని మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడక్కడ అన్నారు. అందుకు కొంత సమయం ఇవ్వవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్యయోధుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ తిమ్మారెడ్డి పత్రికా విశేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక విషయంలో అడ్‌హాక్ కమిటీకి గ్రీన్ ఎన్నికలు చేయగలదని తన ఆశాభావం ప్రకటించారు.

రాష్ట్రకాంగ్రెస్ కమిటీ ఎప్పుడూ నిర్ణయాలను బలవంతాన రుదుతూఉండేదని మరి ఒక విలేకరి ప్రశ్నించగా నియంత్రణలో కంటే ప్రజాస్వామ్యంలోకి నియంత్రణం ఎక్కువ ఉంటుందని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

రాయలసీమకు పూర్వపుఆంధ్రరాష్ట్రంలోనే న్యాయంజరిగింది. కాని ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ తర్వాత రాయలసీమకు రావలసిన వాటాలేదని ఆయనఅన్నారు.

శ్రీకాకుళం, విశాఖపట్టణంజిల్లాలుఅన్నివనరులూ సమృద్ధిగాగలవే అయినప్పటికీ అధిక ధరలవల్ల నిర్లక్ష్యానికి గురి అవుతూ వస్తాయని ఆయన అన్నారు.

ప్రత్యేక తెలంగాణా సమస్యగురించి ప్రస్తావిస్తూ ఆ సమస్యపై నిరసనం తీసుకొనవలసింది కేంద్రప్రభుత్వమనిఒకప్పుడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలని మరొకప్పుడు సమైక్యతత్వాలని అర్థంలేనివి పలుకుతూ పొరుంచేఇకదానికొక అంతుఉంటూ ఉండదని శ్రీ రెడ్డి కేంద్రంలో మంత్రిగా కొనసాగిస్తుంటే ఆయన తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి వాడు కాదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

భాషాంధ్రోద్యమ కాలంలో కన్నించిన ఉత్సాహం పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధం కాలంలో తిరిగి పెల్లుబికినదని ప్రజలు పార్టీ, ప్రాంత, కుల, మతవిభేదాలను మరచి దేశరక్షణ కృషిలో పాల్గొన్నారని ఆ ఉత్సాహాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు.

నీళ్ల కేటాయింపులో యువకులకు, స్వాతంత్ర్య యోధులకు న్యాయమైన వాటా ఇవ్వాలని ఇదివరకటి మాదిరిగా వారిని నిర్లక్ష్యంతోచూడరాదనిఆయనసమర్థించేసారు

అడ్‌హాక్ కమిటీ కూర్పు గురించి ప్రశ్నించగా ప్రజలు కోరినప్పుడే ప్రజాస్వామ్యంలో అనివార్యమైనదేనని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

తెలంగాణా ప్రజల ఇష్టాయిష్టం గురించి ప్రశ్నించగా ఒకరు మరొకరికి అన్యాయం చేస్తున్నారనే భావం ఎవరికీ కలగకూడదని ఆయన అన్నారు.

కొత్తపల్లి గ్రామంలో కొట్లాటలో ఒకని మృతి: మరో ఇద్దరికి గాయాలు

హైదరాబాద్, జనవరి 3 (పి.టి.ఐ)

కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి గ్రామంలో నిన్న 18 మంది వ్యక్తులు ముగ్గురు వ్యక్తులపై కర్రలతోనూ కత్తులతోనూ దాడిచేసిన పరిణామంగా ఆ ముగురిలో ఒక వ్యక్తి మరణించాడు. విగతా ఇద్దరూ గాయపడ్డారు.

ఒక కొబ్బరితోటనుండి కొబ్బరికాయలు దొంగతనం చేస్తున్న, ముగు వ్యక్తులపై ఆ తోట యజమానివద్దనికి చెందిన 18 మంది దాడిచేసిన పరిణామంగా గాయపడిన వారిలో ఒక వ్యక్తి అస్పత్రికి తరలించే లోగా మరణించాడు. మిగిలిన ఇద్దరూ అస్వస్థతలో చికిత్స పొందుతూ క్రమక్రమంగా కోలుకుంటున్నారు.

ముమ్మడివరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

తెలంగాణా ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారం

రాష్ట్రవైద్యశాఖ మంత్రి ఇబ్రహీంఅలీ అన్సారి హామీ

హైదరాబాద్ జనవరి 3

ఆంధ్ర ప్రాంతంలోని ఆయుర్వేద వైద్యులకు పరీక్షలు నిర్వహిస్తున్న, గిరిగానే తెలంగాణా ప్రాంతంలోని ఆయుర్వేద వైద్యులకు కూడా పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంపట్ల తెలంగాణా ఆయుర్వేద వైద్యుల సంఘం కార్యదర్శి శ్రీ సి. బాలకృష్ణయ్య పత్రాన్ని వ్యక్తం చేశారు.

ఇప్పటివరకూ వస్తున్న దరఖాస్తులను పరిశీలించడం పూర్తి కాయగల్గినప్పటికీ తెలంగాణాకు చెందిన ఆయుర్వేద వైద్యులు కొత్తగా రిజిస్ట్రేషన్‌కి పెట్టుకున్న దరఖాస్తులు స్వీకరించడాన్ని ప్రభుత్వం నిలిపివేయటం ఆందోళన కల్గిస్తున్నదనీ ఆంధ్ర ప్రాంతంలో కొత్తవారికంటే దరఖాస్తులు స్వీకరిస్తుండగా తెలంగాణా ప్రాంతంలో ఆ కార్యక్రమాన్ని నిలిపివేయటం అన్యాయమనీ శ్రీ బాలకృష్ణయ్య అన్నారు.

తెలంగాణా ఆయుర్వేద వైద్యసంఘం కార్యదర్శి శ్రీ బాలకృష్ణయ్య రాష్ట్రవైద్య శాఖమంత్రి శ్రీ ఇబ్రహీంఅలీ అన్సారిని కలుసుకొని తమ సమస్యలను గూర్చి మంత్రికి విన్నవించారు.

ఈ విషయాన్ని త్వరలో పరిశీలించి ఈ సమస్య పరిష్కారమయేట్లు చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

"నరోత్తమ రెడ్డి నియామకం అక్రమం"

రాజబహదూర్ గౌడ్ విమర్శ

హైదరాబాద్, జనవరి 3

ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సిలర్‌గా శ్రీ మూలకం నరోత్తమరెడ్డి నియామకం కేవలం రాజకీయ ప్రయోజనాల సాధన దృష్ట్యా జరిగినది మాత్రమే ననీ, అయన వైస్ ఛాన్సిలర్‌గా కొనసాగే సమయంలో యూనివర్సిటీ విద్యార్థులలో రాజకీయ కక్షలను ప్రోత్సహించినట్టుమాత్రమే అవుతుందనీ రాష్ట్రశాఖ మాజీ మంత్రి సరాయ కార్యదర్శి శ్రీ రాజబహదూర్‌గౌడ్ నేడు తన పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

వైస్‌ఛాన్సిలర్‌గా నియమితుడయే వ్యక్తి విద్యారంగంలో ప్రసిద్ధుడైన వ్యక్తి అయి ఉండాలనీ, పలువురి విద్యార్థులు అనేకంగా కలిగాలని కంటే గౌరవాన్ని పొందగల లక్షణాలు ఆ వ్యక్తిలో ఉండాలనీ, ఈ దృష్ట్యాచూస్తే శ్రీనరోత్తమరెడ్డి వైస్ ఛాన్సిలరీ పదవికి కేవలం అనర్హుడనీ, రాష్ట్రప్రభుత్వం యూనివర్సిటీలోని ప్రమాణాలు తగ్గియున్నదని ఉపాధ్యాయులను నిర్దిష్టంగా తన విద్యారంగానికి సంబంధించిన పదవులను కూడా రాజకీయ నాయకులకు దారాదత్తం చేస్తున్నదనీ, ఉస్మానియా విద్యాలయం అభివృద్ధికోరే విద్యావేత్తలు, యథార్థయోగ్య నిపుణులు వైస్ ఛాన్సిలర్‌గా శ్రీ నరోత్తమరెడ్డి నియామకాన్ని వ్యతిరేకించారనీ శ్రీ రాజబహదూర్‌గౌడ్ తన ప్రకటనలో తెలియజేశారు.

తెలంగాణా విద్యార్థి సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎన్.వి. మూలి నేడొక పత్రికా ప్రకటనలోస్తూ శ్రీ నరోత్తమరెడ్డికి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పదవి లభించినట్టు వెలువడిన వార్త తెలంగాణా విద్యార్థులందరికీ ఆగ్రహం కలిగించిందనీ ఈ నియామకం ద్వారా రాష్ట్రప్రభుత్వం కేవలం విద్యారంగానికే కాక తెలంగాణా ఉద్యోగులందరికీ ద్రోహం చేసినట్టు అవుతుందని తెలియజేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి వ్యవహార నిపుణులుగా ప్రొఫెసర్లుగాను ఉన్నవారే ప్రథమములు శ్రీ ఆదిత్య అలీ, శంకర్ శ్రీఎన్.వి.సుబ్బారావు ప్రభృతులు ఉండగా రాష్ట్రప్రభుత్వం తెలంగాణా ఉద్యోగాల ప్రాధాన్యతను ధ్వంసంచేస్తూ పరిపాలనా రంగంలోనే కాక విద్యారంగంలోకూడా అధికారపార్టీ అనుయాయులను ఉన్నతస్థానాలలో నియోగించటం తెలంగాణా ఉద్యోగులకు బాధ్యత పూర్వకంగా అన్యాయం చేస్తున్నట్టే కాగలదని శ్రీ మూలి తన ప్రకటనలో తెలియజేశారు.

త్వరలో ప్రభుత్వనిర్ణయం మారకుంటే ఆందోళన

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యాయులందరికంటే సీనియర్‌గా ఉన్న శ్రీ అలీఅలీ వైస్‌ఛాన్సిలర్‌గా నియమితులు కావటానికి పూర్తి అర్హతలు కలవారు కావటమే కాక అయన మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికావటం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పాటించిన్న ప్రస్థానం అర్థంగా కూడా ఉన్నదనీ పీటన్నిందనీ నిర్ణయంలేని రాష్ట్రప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలన్నిట్టా శ్రీ నరోత్తమరెడ్డిని వైస్ ఛాన్సిలర్‌గా నియోగించిందనీ శ్రీ మూలి విమర్శించారు.

శ్రీ నరోత్తమరెడ్డిని వైస్ ఛాన్సిలర్‌గా నియమించటంలో రాష్ట్రప్రభుత్వ వైఖరిని పునఃపరిశీలించాలని విద్యార్థులు సంఘాలన్నీ పోటీకి పిలుపు అందజేస్తున్నామనీ ప్రభుత్వము ఒక నెల రోజులలోగా తన నిర్ణయాన్ని మార్చుకోనని పక్షంలో ఆందోళన తప్పనిసరిగా అవుతుందని శ్రీ మూలి హెచ్చరిక చేశారు.

స్వతంత్ర పార్టీ నాయకుని విమర్శ

యూనివర్సిటీ వైస్‌ఛాన్సిలర్ పదవికి విద్యావిషయం గురించి విద్యార్థులను గురించి తెలిసిన వారినిమాత్రమే నియమించియుంటే సమంజసంగా ఉండేనని స్వతంత్ర పార్టీ తెలంగాణా ప్రాంత కన్వీనర్ శ్రీ ఎన్. వి. పంతులు అన్నారు. కనీసం విద్యారంగంపట్ల కాని రంగంలో నయినా కలుపికి రాజకీయాలను దూరంచకుండా పనిచేయించి యుంటే ప్రభుత్వానికి కృతజ్ఞతలైనా లభించేవారమని తాను అభిప్రాయం లభించిన ప్రతిలోట చివరకు యూనివర్సిటీలువట్టికి వైస్ ఛాన్సిలర్ కమిషన్ వంటి సంస్థలు నిస్పక్షపాతంగా ఉంటాయని ఆశించిన సంస్థలను సైతం రాజకీయ నాయకులతో నింపే ఈ ప్రభుత్వం నుండి ఒక ఇంతకంటె ఎంతో ఆశించి లాభం లేదనీ, ఇదేయూనివర్సిటీ వైస్‌ఛాన్సిలర్‌గా డాక్టర్ పిన్నమనేని నరసింహారావును నియమించి ప్రజాస్వామ్యానికి విరుద్ధ పవనాలు వీచకుండా శృంగభంగం పొందిన తరువాతనూ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలుగకపోవడంతోబాధపడినమని శ్రీవంతులు అన్నారు.

స్వాతంత్ర్యభారతి

మెల్బోర్న్ క్రికెట్ పోటీలో గారీ సోబర్స్ సెంచరీ

మెల్బోర్న్, జనవరి 3 (పి.టి.

బంగ్లాదేశ్‌లో పరిపాలనా వ్యవస్థ పునరుద్ధరణ

ఢాకా జనవరి 3 (పి టి ఐ)

బంగ్లాదేశ్ విముక్తి సాధించి రెండు వారాలయినా ముగిసిందో లేదో దేశమంతటా పౌర పరిపాలన పునరుద్ధరణ జరుగుతూ వస్తోంది. తొమ్మిది నెలలుగా అలాగే జరగకపోవడానికి పౌర హింసా కాండ కారణమైనది. ఈ ప్రాంతం కోలుకొని ఇప్పుడు మామూలు పరిస్థితి ఏర్పడుతున్నది.

సిల్హెట్ బారిసాల్, ఖుల్నా జిల్లాలలో తప్ప మిగతా అన్ని జిల్లాలలో జిల్లాకలెక్టరు తమ పదవీ బాధ్యతలను తిరిగి స్వీకరించి తమ విధ్యుక్త ధర్మాలను నిర్వహిస్తున్నారు. కొంత మంది సిబ్బందితో నయినా నరేంద్ర పోలీసు స్టేషన్లు పని చేస్తున్నాయి.

సిల్హెట్ మినహా మిగతా జిల్లాలన్నిటితో టెలిఫోన్ తంతి తపాలా సంబంధాలు, పునరుద్ధరణ జరిగింది. సిల్హెట్‌తో కూడా సంబంధాలు త్వరలో నెలకొంటాయని పోస్టు మాస్టర్ జనరల్ ప్రకటించారు.

రాజధాని ఢాకాలో బ్యాంకులు ట్రెజరీ ఆఫీసులు గతనెల 27వ తేదీ నుండి ప్రభుత్వ కార్యకలాపాలను సాగిస్తున్నాయి.

దినాజ్‌పూర్ జోగా, కుష్టియా, పబ్నా జిల్లాలు తప్ప మిగతా అన్ని జిల్లాకేంద్రాలతో పోలీసు వైర్‌లెస్ సంబంధాలు నెలకొన్నవి. సివిల్ డివిజనల్ పట్టణాన్నిటితోకూడా వైర్‌లెస్ ప్రసారసంబంధాల పునరుద్ధరణ పూర్తయింది.

ఢాకానుండి బారిసాల్ ఖుల్నా, చిట్టగాంగ్ గోపాల్‌గంజ్, నారాయణగంజ్ మొదలగు పట్టణాలకు నిలకడ్వాలలో బస్సు మార్గాన పడవలద్వారా రవాణా ఎగుమతి తిగుమతులు రాకపోకలు సాగుతున్నాయి.

ఢాకా జెస్సోర్ పశ్చిమ నగర్ కోమిల్లా, చిట్టగాంగ్, సిల్హెట్ విమానాశ్రయాల మరమ్మతులు, రోడ్డు, రైలుమార్గాల మరమ్మతులు జరుగుతున్నవి. పూర్తయినందువల్ల దాకపోకలు రవాణా నిరాటంకంగా సాగుతున్నది.

బెంగాలీలుకానివారిపై పరివార తర్యలు కొనసాగుతున్నవి. భయానికికూడా ఆధారంలేదని తెలిసింది. బంగ్లాదేశ్‌లోఉన్న మూడు లక్షల 46వేల మంది బెంగాలీయేతరులలో 28వేలమంది మాత్రమే భారత సైనికుల రక్షణలో ఉన్నారు. మిగతా జనం సర్వసాధారణంగా మనుగడ సాగిస్తూ నిర్భయంగా తిరుగుతున్నారు. ఒకచోటకూడా బెంగాలీ పౌరులపై దౌర్జన్యం జరిగిన సమాచారం లేదు.

మామూలు పరిస్థితి తిరిగి నెలకొంటున్నది. శరణార్థులు అనుదినం అధిక సంఖ్యలో స్వగ్రామాలకు తిరిగి వస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని సిలిగుడి సమీపంలోని శిబిరాలనుండి దాదాపు మూడులక్షలయ్యాభై వేలమంది శరణార్థులు తిరిగి తమ మాతృభూమికి ప్రయాణమైనట్లు తెలిసింది.

యూనివర్సిటీలు తప్ప మిగతా విద్యాసంస్థలన్నిటిలో ఎనిమిదవ తేదీనుండి పని పారంభమవుతుంది.

దేశ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవన పొందికై తేయాకుతోటలు, పరిశ్రమలు ఇతర పరిశ్రమలన్నిటిని ప్రభుత్వ స్వాధీనం చేసుకొని నిర్వహణ బాధ్యతలను నియమించింది.

పాకిస్తానీలు లొంగిన పౌరులవద్ద నుండి క్రమంగా స్వాధీనం చేసుకున్న మోటారు వాహనాలను తిరిగి యజమానులకు అప్పగించడానికి చర్యలు గైకొంటున్నారు. పెట్రోలు, డీజిల్ ఆయిల్ రసాయనాలు కొరతగా ఉన్నవి. కాబట్టి రీడ్‌పూర్‌లో పాక్ సైన్యం దాచిఉంచిన నిలువల నుండి ఈ నూనెలను సరఫరా చేస్తున్నారు.

ఢిల్లీ మనిలా లండన్, కాట్మండు నగరాలతో ఢాకానగరానికి టెలిఫోన్ సంబంధాలు ఉన్నాయి.

నిరుద్యోగ ఇంజనీర్లు, విజ్ఞానవేత్తలకు ఉద్యోగాల కల్పన

పథకం పరిశీలనలో ఉన్నట్టు మంత్రి వెల్లడి

తంజావూరు జనవరి 3 (యు ఎన్ ఐ)

నైపుణ్యులు పాంతేతికులు ఇంజనీర్లకు ఉద్యోగాలను ఇచ్చే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర ప్రణాళికా మంత్రి సి సుబ్రహ్మణ్యం నిన్న పత్రికలవారికి తెలిపారు.

దేశంలోని సమస్త సంపదలను సమగ్రంగా సర్వే చేయించడానికి ప్రభుత్వం సంకల్పించినదని ఈ నిమిత్తమై అధిక సంఖ్యలో నిపుణులు అవసరం కాగలదని ఆయన నుడివారు.

రంగాలను అదుపులో పెట్టడానికి సమన్వితమైన స్థాయిలో ఉండడానికి ప్రభుత్వం ఒక వ్యవస్థను ఏర్పరచదలుచుకున్నట్టుకూడా సి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈసంస్థ ఆధారధాన్యాల సంబంధమైన పథకాలు పస్తాళి, పంచదార, మిల్లు జీవితాలవారి సరుకులను అన్నింటిని సేకరించి పరిపాలనా చేయగలదు.

బంగ్లాదేశ్ కుస్వాతంత్ర్య ప్రదానం చరిత్రలో అపూర్వ సంఘటన

న్యూఢిల్లీ జనవరి 3 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించి అధికారాన్ని అధికారాన్ని అక్కడి స్థానిక ప్రజలకు అప్పగించడం ద్వారా భారతదేశంలో పరిపాలన చరిత్రలోనే అపూర్వమైన కర్తవ్యాన్ని నిర్వహించిందని ఈ సంఘటన చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని రక్షణ మంత్రి జగజీవన్‌రామ్ అన్నారు.

పాకిస్తాన్‌లో ఒకభాగాన్ని కబళించిందని మన లక్ష్యంకాదని బంగ్లాదేశ్‌కుస్వాతంత్ర్య ప్రదానం చేయడమే మన లక్ష్యమని జగజీవన్‌రామ్ మొన్నఇక్కడ శ్రీ సి కె పేరియల్ సిల్వాంది సమావేశంలో వివరించారు.

గాయపడిన జవాన్లతోనిండి ఉన్నగదాల లయన్స్‌క్లబ్ తరఫున తోపుడుకుర్చీలు, నీరుతాగుటకే బాయిలర్లు స్వచ్ఛంద ఘ్యాగ క్లబ్బన్న శ్రీ ఎ ఎమ్ గోవర్దన్ తిరుమలగిరి సైనికాస్పత్రి వద్ద బ్రిగేడియర్ యం కె బాలచంద్రన్‌కు అందజేసినప్పటి దృశ్యం శ్రీ బి రాన్ పెర్నెన్, కర్నల్ నూర్జహాయణ కర్నల్ రావులను కూడా ఈ చిత్రంలోచూడవచ్చు.

పాకిస్తాన్ నుండి యుద్ధ ప్రమాదం తొలగలేదని గోల్వాల్కర్ హెచ్చరిక

కలకత్తా, జనవరి 2 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్ నుండి యుద్ధ ప్రమాదం ఇంకా తొలగిపోలేదని ఆర్ ఎస్ ఎస్ నాయకుడు శ్రీ గోల్వాల్కర్ మొన్న ఇక్కడ ఒక పెద్ద బహిరంగ సభలో వ్యాఖ్యానించారు.

పాకిస్తాన్ ఆవిర్భవించిన నాటినుండి భారతదేశంపై యుద్ధ హేతువులేనూ ఆయుధ సంఘర్షణకు తలపడడం దానికి అలవాటైపోయిందనీ ఎటువంటిపరిస్థితినైనా ఎదుర్కొనేందుకు మనం సమైక్యతతో ఉండాలని ఆయన సూచించారు.

మనం ఏకపక్షంగా యుద్ధ విరమణ చేసినప్పటికీ పాకిస్తాన్ వైఖరిత్వాన్ని ప్రదర్శించక పోతున్నదని ఆయన అన్నారు.

యుద్ధ సమయంలో ఐక్యరాజ్యసమితిలో వివిధ దేశాలు చేసిన ప్రసంగాలవల్ల ఎవరు అసలైన విధ్వంసకులో తేలిపోయిందనీ వీటిని దృష్టిలో ఉంచుకొని మన విదేశాంగ విధానాన్ని జాగ్రత్తగా అనుసరించాలని ఆయన సూచించారు.

భారత్ సేవక్ సమాజ్ అడ్‌హాక్ కమిటీ సమావేశం

హైదరాబాద్, జనవరి 3

భారత్ సేవక్ సమాజ్ రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ సమావేశం విజయవాడలో జరిగిందని కార్యదర్శి శ్రీ యం సుబ్బారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ కన్వీనర్‌గా శ్రీ ఎన్. సంపత్‌కుమార్‌ను కేంద్ర భారత్ సేవక్ సమాజ్ నియమించిందనీ, కేంద్రం నియమించిన ఈ అడ్‌హాక్ కమిటీలోని మొత్తం 19 మంది సభ్యులు విజయవాడ సమావేశంలో పాల్గొన్నారనీ కొత్త సభ్యులను చేర్చించి క్రియాశీల కార్యక్రమాలను చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించారనీ ఈ ప్రకటనలో వివరించారు.

ఇండియాకు లక్షలాది అమెరికన్ల సంఘీభావ

యుద్ధకాలంలో ప్రధానికి రుపుతెప్పులుగావచ్చిన ఉత్తరాలలో వెల్లడి

న్యూఢిల్లీ జనవరి 3

బంగ్లాదేశ్ విముక్తికై భారత ప్రభుత్వం తీసుకున్న చర్యపట్ల అమెరికా ప్రజలు పూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్టు ఇటీవల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి అమెరికాలో పేర్కొదు పాంతాలనుండి అనేకమంది అమెరికన్ పౌరులు సహకులు, విద్యార్థులు రాసిన ఉత్తరాలు నిర్ధారణ చేస్తున్నాయి.

"అమెరికా ప్రజలు భారతదేశాన్ని వ్యతిరేకిస్తున్నారని భావించవద్దు. నా మనుషుకు నేనేకాక అనేకమంది అమెరికా ప్రజలు భారతదేశాన్ని సమర్థిస్తున్నారు. అమెరికా ప్రభుత్వం భారత వ్యతిరేక విధానాన్ని అవలంబించటం మాకు సమ్మతం కాదు" అని అమెరికానుండి ఒక మహిళ రాసింది.

చికాగోలోని వుడ్‌లాన్ నుండి ఒక పౌరుడు గత డిసెంబర్ 6న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక ఉత్తరంరాస్తూ "వనుత వంశోద్భవమయంలో వినుగు జనించేసే అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చర్యలను అడ్డుకొనలేని అసమర్థులమైనందుకు ఎంతో చింతిస్తున్నాము" అని తెలియజేశారు.

"లాస్ ఏంజిల్స్ నుండి ఒక మహిళ మానవత్వాన్నీ, కరాతకత్వాన్నీ, అందరినూ స్వాతంత్ర్యాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ పరిరక్షించేందుకై మీరు ధైర్యంతో తీసుకున్న చర్యపట్ల మేమెంతో అభినందిస్తున్నామని న్యాయం, మానవత్వం, సత్యం ఇత్యాదులన్నీ కృషిచేసే భారతదేశానికి మా పూర్ణ ముద్దతును అందజేయాలని మేము ప్రతిజ్ఞ చేశాం" అని రాశారు.

పెర్‌మాంట్ నుండి మరో మహిళ "లక్షలాది అమెరికా ప్రజలు భారత దేశంపట్ల సౌహార్ద్ర భావంతోనే వ్యవహరిస్తున్నారని నేను దృఢంగా చెప్పగలుగుతున్నాను. తూర్పు ఖండంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతపట్ల అమెరికా ప్రభుత్వం స్నేహంతో వ్యవహరించటానికి బదులు శత్రుత్వధోరణిలో మెలగటం మాకు ఎంతో బాధాకరంగా ఉంది" అని రాశారు.

న్యూ హామ్‌షైర్ నుండి ఒక ఉర్సులిన్ "తూర్పు పాకిస్తాన్‌పై మీరు తీసుకున్న చర్యపట్ల మీకు అభినందనలు తెలియజేస్తున్నాను" అని తెలియజేశారు.

ప్రధానికి అమెరికా ప్రజలనుండివచ్చిన ఉత్తరాలలోఅధికభాగం విద్యార్థులురాసినవి.

టెక్సాస్‌లో ఒక ఎలిమెంటరీస్కూల్‌లో 6వ తరగతి విద్యార్థులు "భారత-పాకిస్తాన్ యుద్ధం మంచిదేనుగులు" అనే విషయంపై ఉపన్యాస పోటీని నిర్వహించటమేకాక ఈ విషయమై వోటింగ్‌కూడా నిర్వహించారనీ అత్యధిక మెజారిటీ విద్యార్థులు భారత దేశాన్నే పూర్తిగా సమర్థించారనీ ఆ విద్యార్థులు విడివిడిగా ప్రధానికి రాసిన ఉత్తరాలలో తెలియజేశారు.

"పాకిస్తానీతో యుద్ధం విషయంలో తప్పంతా భారతదేశానిదేనని నేను భావించటంలేదు. భారత దేశాన్ని పరిపాలిస్తున్న మీరు మీ దేశభవిష్యత్తు దృష్ట్యా ఏది ఉత్తమమో ఆచరణ తీసుకున్నారు. అంతవరకు న్యాయమేనని నేను సమ్ముతున్నాను" అని ఒక విద్యార్థి ప్రధానికి రాసిన ఉత్తరంలో తెలియజేశారు.

ఇదివాయిస్ విశ్వవిద్యాలయంలోనిఇద్దరు ఉపాధ్యాయులు "ఈ యుద్ధ ప్రమాదం సంభవించిన సమయంలో మేము మా సమర్థనను స్థైర్యాన్నీ మీకు అందజేస్తున్నాము" అని తమ ఉత్తరంలో రాశారు.

వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయలేకపోతే పదవికి రాజీనామా

పిసిసి అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు ఇస్మాయిల్ ప్రకటన

హైదరాబాద్, జనవరి 3 (యు ఎన్ ఐ. పిటిఐ)

రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల ప్రజలకు మైనారిటీ వర్గాలకూ సామాజిక న్యాయం జరిగితీరాలని పక్షంలో తాను తన పదవికి రాజీనామా ఇచ్చివేస్తానని ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడుగా ఎన్నికైన మహమ్మద్ ఇస్మాయిల్ నిన్నఇక్కడ ప్రకటించారు.

శ్రీ ఇస్మాయిల్ గురువారం వెనుకబడిన వర్గాల ప్రతినిధులు ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై ప్రకటన చేశారు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ప్రజానీకంలో అత్యధిక సంఖ్యాకులైన వెనుకబడిన వర్గాలూ మైనారిటీలకు కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గంలోనూ, రాష్ట్ర శాసనసభలోనూ సరియైన ప్రాతినిధ్యం ఏర్పడేటు తాను శక్తి వంచనలేకుండా కృషిచేస్తానని శ్రీ ఇస్మాయిల్ హామీ ఇచ్చారు.

భూస్వాములు, ధనికవర్గాల వారు పార్టీపై పెత్తనాన్ని చెలాయించే రోజులు త్వరలోనే గతిస్తాయని ఆయన అన్నారు. జిల్లా పరిషత్‌ల అధ్యక్షులుగానూ ఇతర ఉన్నత బాధ్యతలుగానూ పాలన యంత్రాంగంలోని ప్రముఖ స్థానాలలో ఉద్యోగులుగానూ వెనుకబడిగల కాంగ్రెస్‌వారు తమ బందువులనే నియోగించగలిగేటట్లుగా తగు ప్రయత్నాలు చేస్తుండటాన్ని శ్రీ ఇస్మాయిల్ ఖండించారు.

వచ్చే ఎన్నికలలో రాష్ట్ర విధానసభ స్థానాలలో అరమం 60 శాతమైనా వెనుకబడిన వర్గాలకూ మైనారిటీలకూ ఇతరులకు వర్గాలకు మాత్రమే కేటాయించాలని ఆయన సూచించారు.

ఏదో నెపంతో యుద్ధంలో రూజ్‌వెల్ట్ యత్నం

రెండవప్రపంచ జోక్యానికి

లండన్, జనవరి 3 (ఎ పి)

రెండవ ప్రపంచయుద్ధంలో అమెరికాను దించే నిమిత్తం ఏదోఒక సంఘటనను సృష్టించడానికి అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి రూజ్‌వెల్ట్ యత్నించినట్లు నిన్న బహిరంగపరచిన బ్రిటిష్ రహస్యపత్రాలవల్ల తెలిసింది.

రూజ్‌వెల్ట్ ఇలాయత్నించినా నాలుగు నెలలకే జపాన్ పెరల్‌హార్బర్‌పై దాడి చేసింది.

నాజీ జర్మనీలో కర్తృత్వం ప్రారంభించేందుకు అనువుగా ఒకసంఘటనను సృష్టించడానికి తాను యత్నిస్తున్నానని రూజ్‌వెల్ట్ అప్పటి బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్‌చర్చిల్‌కు 1941 ఆగస్టులో తెలియజేసినట్టు తాజాపత్రాలవల్ల వెల్లడైంది.

పైమానికదళం, నౌకాదళాలనుండి అవసరమైన సహాయం లభించనందువల్లనే ఫ్రాన్స్‌లోని డిప్పేపై కెనడాజరిపినదాడి విఫలమైనదని తాజాపత్రాలవల్ల తెలిసింది.

ఈదాడిలో పాల్గొన్న 4,961 మంది కెనడా సైనికులలోను 2,868 మంది మృతి చెందడమో, గాయపడడమో, తప్పిపోవడమో జరిగింది.

బంగ్లాదేశ్‌లో కమ్యూనికేషన్ల పునరుద్ధరణ సమస్య

సోవియట్ యూనియన్ సహాయంపై చర్చ

ఢాకా జనవరి 3 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ కమ్యూనికేషన్ల పునర్వ్యవస్థీకరణకు సోవియట్ యూనియన్ సహాయంచేసే విషయం బంగ్లాదేశ్ కమ్యూనికేషన్ల మంత్రి అబుల్ అజీజ్ ఢాకాలోని సోవియట్ కాన్సుల్ జనరల్ వి పోపోవ్‌తో మధ్య మొన్న జరిగిన సమావేశంలో చర్చకు వచ్చింది.

బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి సోవియట్ ప్రభుత్వం ప్రజలు అందజేసిన మద్దతువల్ల అబ్దుల్ అజీజ్ తన కృతజ్ఞత తెలియజేసారు.

పటం చెర్వులో నాటక పోటీలు

(ఆంధ్రభూమి విలేకరి)

నంగారెడ్డి జనవరి 3

మెదక్ జిల్లా, పటన్ చెర్వు సమితి నిర్వహించిన నాటక పోటీలలో స్థానిక మంజీరా కళానికేతన్ వారు ప్రదర్శించిన మేమంతా పెద్దమనుషులం. సాంఘిక నాటకమునకు ప్రథమ బహుమతి లభించినది. దీనిలో కథా నాయకుడుగా నటించిన శ్రీ సి. హెచ్ నారాయణ ఉత్తమ నటునిగా ఎన్నికైనారు.

ఈ సందర్భంగా ఏర్పాటయిన సభకు సమితి అధ్యక్షుడు శ్రీ వి. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శ్రీ వి మహేంద్రనాథ్ బహుమతి ప్రదానం చేసారు.

ఏడుగురు మణిపూర్ రెవెన్యూషనరీ పార్టీ సభ్యుల అరెస్టు

ఇంఫాల్, జనవరి 3 (యు.ఎన్.ఐ)

ఖరికాన్ సబ్ డివిజన్‌లోని లలిసేర గ్రామంలో మణిపూర్ రెవెల్యూషనరీపార్టీకి చెందిన ఏడుగురు సభ్యులను అరెస్టు చేసినట్టు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలిపారు.

మూడు ఆటోమేటిక్ రైఫిళ్ళు, ఒక స్టెన్ గన్, ఐదు చేతిబాంబులు, వేయిరౌండ్లకు పైగా మందుగుండు సామగ్రి వారివద్ద పట్టుబడినట్టుకూడా నిన్న ఇక్కడ ఆయన చెప్పారు.

వేములవాడ సమితి రైతులకు 3 లక్షలమేర స్వల్పకాలిక రుణాలు

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, జనవరి 3

వేముల సమితిస్థాయి సంఘ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. భగవంతరావు అధ్యక్షత వహించారు.

సమితిపరిధిలో రైతులకు స్వల్పకాలిక రుణాల్ క్రింద రెండులక్షలు ఎరువుల నిమిత్తం లక్షరూపాయలు, క్రిమిసంహారిక మందులకు 40వేలు. మొత్తం 3లక్షల 40వేల రూపాయలు మంజూరుచేసారు.

ముఖ్య వార్త

ప్రత్యేకమైన [illegible] మోడల్ [illegible] ఇప్పుడు [illegible] ఇవ్వబడుతుంది. [illegible] ఇవ్వబడుతుంది. [illegible] ఇవ్వబడుతుంది.

మొదటి చిత్రం: ఇలిత్తా నుండి ప్రత్యేక రైలులో లీసుకువచ్చిన గాయపడిన జవానులలో ఒకరికి రాష్ట్ర గవర్నర్ శ్రీ ఇందూభాయ్‌షాయి ఒక ప్యాకెట్‌ను బహూకరించినప్పటి దృశ్యం. మధ్య చిత్రం: తూర్పు రంగంలో గాయపడిన ఒక జవాను. మూడవ చిత్రం: గాయపడిన మరో జవానుకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఒక ప్యాకెట్‌ను బహూకరించినప్పటి దృశ్యం.

భారత-పాక్ యుద్ధంనిలిపివేత సమితివల్ల సాధ్యంకాదని అమెరికాకు ముందే తెలుసు

వైట్‌హౌస్ రహస్య పత్రాల ఆధారంగా అండర్‌సన్ వెల్లడి

వాషింగ్టన్, జనవరి 3 (రాయిటర్)

భారత-పాకిస్తాన్ యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి ఆపగలుగుతుందని అమెరికా ఎన్నడూ నమ్మకం పెట్టుకోలేదని వైట్‌హౌస్ రహస్యపత్రాలు వెల్లడిచేస్తున్నాయని అమెరికన్ రాజకీయ వ్యాఖ్యాత జాక్ అండర్‌సన్ వ్రాశారు

మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ఆపడంలో నవంబర్ సంస్థ వైఫల్యాన్ని చూసినతర్వాత ఏదో పరిష్కారం కుదురుతుందని అమెరికా ఆశించడం నిష్ప్రయోజనమని ప్రెసిడెంట్ నిక్సన్ నమ్మాడు హెన్రీ కిసింజర్ అభిప్రాయ పడినట్టు అండర్‌సన్ తెలిపారు

అండర్‌సన్ ప్రతిరోజు వ్రాసే వ్యక్తిగత వ్యాసాలను 700 పత్రికలు ప్రచురిస్తాయి అందులో రహస్యపత్రాల భాగాలను వెల్లడి చేసారు

భారత-పాకిస్తాన్ యుద్ధంలో నిక్సన్ వైఖరి విధానం రాజకీయంగా విలువైనదని అండర్‌సన్ వ్రాశారు

డిసెంబర్ 4నాటి వైట్‌హౌస్ సమావేశంలో నిక్సన్ విదేశాంగ వ్యవహారాల ప్రధాన సలహాదారు డాక్టర్ కిసింజర్ ఐక్యరాజ్యసమితిని అవహేళన చేసారు సరిగా అదేరోజు భద్రతామండలి సమావేశంలో యుద్ధవిరమణకు తక్షణచర్య తీసుకోవాలని అమెరికా కోరినది.

ఇరువురి పరిస్థితులలో ఐక్యరాజ్యసమితి ప్రభావవంతంగా పని చేయలేకపోతే మధ్యప్రాచ్యంలో కూడా సమితి పనితీరు ఏలా ఉంటుందని కిసింజర్ వైట్‌హౌస్ సమావేశంలో వాదించారు. రెండు వారాలు అవస్థపడ్డ వలితం లేకపోయిందని అమెరికా తన విధానాన్ని స్పష్టంగా ప్రకటించడానికి భద్రతామండలిని తక్షణ చర్యకై కోరాలని అతను సూచించారు ఆ తర్వాత యుద్ధానికి ప్రధాన బాధ్యత భారతదేశానిదే నంటూ అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించినది.

సోవియట్ యూనియన్ ఎట్టాగూ వీటో చేస్తుంది కాబట్టి అంతర్యుద్ధ ప్రయాస అవుతుందని అతనన్నారు.

తూర్పుపాకిస్తాన్‌ను భారతసేనలు ఆక్రమించుకోవడం హరయ్యేదాకా మూడు నాలుగు రోజులు పట్టగలదని అప్పటివరకూ యుద్ధ విరమణకు సోవియట్ యూనియన్ అంగీకరించదని ఇతరఅధికారులు అన్నట్టు ఆండర్‌సన్ రహస్యపత్రాల ఆధారంగా తెలిపారు.

తెల్లిచెరి అల్లర్లకు రాజకీయ చిత్రు

సంఘాధిపతి ఆరోపణ

కాలికోట్, జనవరి 3 (యు.ఎన్ ఐ)

బంగ్లాదేశ్ విముక్తికోసం పాల్గొనిన యుద్ధం అనంతరం కీర్ణ సంభవించిన కాంగ్రెస్‌వట్ల ద్వేషం రెచ్చగొట్టేందుకు, మార్క్సిస్టు పార్టీలట్ల వ్యతిరేకత రెచ్చగొట్టేందుకు "ఒక సంస్థ" సాగించిన రాజకీయ కుట్రఫలితంగానే తల్లిచెరివద్దలోను తన్ను నూరుజిల్లా పరిధిలో ప్రాంతాలలోనూ అల్లర్లు జరిగాయని మార్క్సిస్టు నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

ఈ సంస్థపేరును మాత్రం ఆయన వెల్లడించలేదు.

ఫలానా పార్టీకి సంబంధించిన వారనే మాటతో నిమిత్తంలేకుండా సంఘ వ్యతిరేక శక్తులపై శ్రీమతిగాంధీ కొనాలనిశ్రీనంబూద్రిపాద్ అల్లర్లకు గురైన ప్రాంతాలలో పర్యటించిన అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

న్యాయ విచారణకై కేరళ పి.సి.సి. విజ్ఞప్తి

కొచ్చిన్: తెల్లిచెరిలో జరిగిన దురదృష్టకరమైన బాధాకరమైన సంఘటనపై న్యాయవిచారణ జరిపించాలని కేరళప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ నిన్న విజ్ఞప్తి చేసింది.

ఈ అల్లర్లను నిరోధించేందుకు సరైన సమయంలో తగిన చర్యలు గైకొనడంలో విఫలమైనందుకు గట్టిచర్యలు గైకొనాలని పి.సి.సి సమావేశంలో ఆమోదించిన ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌కు త్వరలో మలేసియా తదితర దేశాల పరిగణన

కౌలాలంపూర్‌లోని ఢాకా ప్రతినిధి ఆశాభావం

కౌలాలంపూర్, జనవరి 3 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ పట్టమానవతా దృక్పథం ప్రదర్శించిన దేశాలలో మలేసియా, సింగపూర్, ఇండోనేసియాలు కూడా ఉన్నాయని బంగ్లాదేశ్‌నుఅని గుర్తించలవని ఎప్పుడు గుర్తిస్తాయోఅనేది ప్రశ్న అని కౌలాలంపూర్‌లోనిబంగ్లాదేశ్ ప్రతినిధి పమ్వాల్ ఆలం అన్నారు

ఈ ప్రాంతంలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేషియా, మలేసియా, సింగపూర్, ఫిలిప్పైన్స్ థాయిలాండ్, బర్మా మొదలైన 14దేశాలను సందర్శించి బంగ్లాదేశ్‌ను గుర్తించవలసినదిగా కోరాడని ఆయన చెప్పారు.

వియత్నాంలో నాలుగు అమెరికన్ విమానాల కూల్చివేత

సైగాన్ జనవరి 3 (ఎ.పి)

ఉత్తర వియత్నాం దళాలు నాలుగు అమెరికన్ విమానాలు కూల్చివేసినట్టు ఇక్కడి అధికారవర్గాలు ప్రకటించారు. అందులో మూడు హెలికాప్టర్ లేదా ఈ వార్తను ప్రసారం చేసింది.

పశ్చిమమండలంలో యుద్ధవిరమణ రేఖపై నిలకడ పరిస్థితి

జనరల్ కాండెత్ ప్రకటన: చండీగఢ్‌లో పౌరసన్మానం

చండీగఢ్, జనవరి 3 (యు ఎన్ ఐ)

పశ్చిమరంగంలో యుద్ధవిరమణరేఖ పొడవునా ఇప్పుడువర్తిస్తిన్నిలకడగాఉందని పశ్చిమమండల సేనాధిపతి లెఫ్టినెంట్ జనరల్ కె పి కాండెత్ నిన్న ఇక్కడ చెప్పారు

కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్తాన్ ఉల్లంఘించినమాట వాస్తవమేనని, అయితే అవి స్వల్పసంఘటనలు మాత్రమేనని జనరల్ కాండెత్ విలేకరులతో అన్నారు.

రాజస్థాన్‌లోని గంగానగర్ ప్రాంతములో మన భూభాగం పైకి గణనీయమైన సంఖ్యలో శత్రుదళాలు సాగించిన కాల్పులను ప్రస్తావించి అది అక్కడకుమాత్రమే పరిమితమైన సంఘటన అనీ లేనట్లయితే యుద్ధవిరమణరేఖపొడవునా అదేమాదిరి సంఘటనలు సంభవించేటంతాయని ఆయన అన్నారు.

మొన్నటి యుద్ధంలో పాకిస్తాన్ సైన్యం బారివద్దకుండిన ఆయుధసామగ్రి మనవాడి కన్న తక్కువైనదికాదనీ, అయితే మన సైనికులు పటుత్వం, శౌర్య సాహసాలతో మిన్నగా పోరాడారని జనరల్ కాండెత్ చెప్పారు

అంతకుముందు జరిగిన పౌర సన్మానంలో చండీగఢ్ పౌరులు తరపున జనరల్ కాండెత్‌కు సన్మాన పత్రం సమర్పించారు ఆయనకు ఒక ఖడ్గాన్ని కూడా బహూకరించారు. తనవల్ల, సాయుధ దళాలవల్ల చూపిన గౌరవానికి జనరల్ కాండెత్ ప్రజలకు దన్యవాదాలు చెప్పారు.

యుద్ధంలో ప్రాణాలొడ్డిన సైనికుల కుటుంబాల వారికి సహాయం

ప్రధాని హామీ: దేశ ప్రజలు కూడా ఆదుకోవాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 3 (పి.టి.ఐ, యు.ఎన్.ఐ)

దేశ గౌరవ ప్రతిష్ఠలను, పౌరుల సమగ్రతనూ పరిరక్షించడంలో ప్రాణాలొడ్డిన సైనికాధికారులు, సైనికుల కుటుంబాలను ఆదుకోవలసినదని దేశ ప్రజలకు ప్రధాని ఇందిరాగాంధీ విజ్ఞప్తి చేసారు

యుద్ధంలో మృతిచెందిన వారి కుటుంబాలవట్ల, గాయపడిన వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించడం అవసరమని ని న్న ఇక్కడ జరిగిన సన్మానసభలో ప్రసంగిస్తూ ఆమె అన్నారు

అటువంటి సైనికుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్వవిధ సహాయం అందజేస్తాయని ఆమె హామీ ఇచ్చారు.

సమాజానికి భారంగా తయారయ్యామనే భావం అంగవికలురైన సైనికులలో కలగడానికే ఆస్కారంలేని రీతిలో వీరిని ఆదుకోవాలని ఆయన అన్నారు వారు దేశానికోసం పోరులు వారిలో ఎన్నడూ ఎట్టి అపోహలూ కలగకుండా చూకోనువలసిన బాధ్యత మనపై ఉన్నది. ఈ అంగవైకల్యాన్ని ఒక గర్వకారణంగా ఎంచుకోవాలి వైజ్ఞానిక సాంకేతిక రంగాలలో ఇంత అభివృద్ధి సాధించిన నేడు అవసరం అంగవైకల్యమనే భావానికే రావులేదని ఆమె అన్నారు

రెండు కాళ్ళు కోల్పోయిన ఒక విదేశ్ సైలట్ ద్వితీయ ప్రపంచయుద్ధంలో దాడులు జరిపి విజయసాధనకు తోడ్పడిన సంఘటనను ప్రధాని ఈ సందర్భంలో ఉదహరించారు.

భారత-రష్యా మైత్రి ఐడంబడిక ప్రాముఖ్యత

నెల్లూరు సభలో పలువురు వక్తల వివరణ

(ఆంధ్రభూమి విలేకరి)

నెల్లూరు జనవరి 3

భారత-రష్యా సాంస్కృతిక సంఘం ప్రధాన ఇటీవల ఇక్కడ ఏర్పాటయిన బహిరంగ సభలో ఇండో-సోవియట్ మైత్రి ఐడంబడిక ప్రాముఖ్యత గురించి పలువురు వక్తలు వివరించారు.

డాక్టర్ పి ఎం శాస్త్రి సభకు అధ్యక్షత వహించారు.

స్థానిక ప్రముఖ్య డి కె దబ్బు కళాశాల ప్రిన్సిపాల్ కుమారి ఎస్ అహ్మదీలీల ప్రధానులోని సోవియట్ యూనియన్ కాన్సులేట్ జనరల్‌తో వైస్-కాన్సుల్ వైఐ బ్రీలోవ్ తదితరులు ప్రసంగించారు

భారత-రష్యా సాంస్కృతిక సంఘం, నెల్లూరు శాఖ కార్యదర్శి శ్రీ వి. అనంత రామయ్య వందన సమర్పణ చేసారు.

కలకత్తాలో 'జూ' ఆఫీసుపై దాడి

54 వేల రూపాయల దోపిడి

కలకత్తా జనవరి 3 (పి టి ఐ)

దక్షిణ కలకత్తాలోని అలంపూర్ 'జూ' ఆఫీసుపై నిన్న తెల్లవారు జామున సుమారు పాతిక మంది దాడి జరిపి 54 వేల రూపాయల నగదు, 7 వేల రూపాయల ఇతర వస్తువులు ఒక తుపాకి అపహరించుకుని వెళ్ళారు

'వస్తువులను గుర్తించ నిరాకరిస్తే ఉద్రిక్తత కొనసాగే ప్రమాదం'

పాక్ పాలకులకు స్వరణ్‌సింగ్ హెచ్చరిక

జలంధర్, జనవరి 3 (యు.ఎన్.ఐ పి.టి.ఐ)

ఉపఖండంలోని పరిణామాలను జాతీయ దృష్టితో పాకిస్తానీ నాయకులు పరిశీలిస్తారాలేదా అనేవిషయంపైనే పాకిస్తాన్‌తో మన భావి సంబంధాలు ఆధారపడి ఉంటాయని విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ చెప్పారు

పాకిస్తాన్‌తో మామూలు సంబంధాలు నెలకొల్పుకోవడానికి మనం సిద్ధంగానే ఉన్నాము అయితే బంగ్లాదేశ్ ఆవిర్భవించినదనే వాస్తవిక పరిస్థితివల్ల పాక్ అధ్యక్షుడు తీసుకొనేవైఖరిపైనే అది ఆధారపడి ఉంటుందని ఆయన చెప్పారు

వాస్తవిక పరిస్థితులను గుర్తించకపోతే ఉపఖండంలో ఉద్రిక్తత కొనసాగుతుందని పాకిస్తాన్ నాయకులను ఆయన హెచ్చరించారు

బంగ్లాదేశ్ అవతరణ అనేది చారిత్రక సత్యం అగ్రరాజ్యమైనా చిన్న దేశమైనా ఆ వాస్తవాన్ని సర్వధాగు రించనిరాకరించజాలదని ఆయనఅన్నారు లోగడినుండి ఢాకాలో ఉంటువచ్చిన తమతమ దౌత్యకార్యాలయాలను పలుదేశాలుమూసివేసుకోలేదనీ, అంతే కాక నూతన ప్రభుత్వంతో సంబంధాలను పెంపొందించుకోవడం మంచిదని భావిస్తున్నాయనీ, ఆ వైఖరే ఇకముందు జరగబోయే బాటిని సూచిస్తున్నదనీ ఆయన చెప్పారు.

కేసరతుగా ముజిబ్‌ను విడుదల చేయాలనికూడా స్వరణ్‌సింగ్ కోరారు.

దిన పత్రికలకు న్యూస్ ప్రింట్ కోటా తగ్గింపు

న్యూఢిల్లీ జనవరి 3 (పి టి ఐ)

1971-72 లో సెన్సింగ్ జాలానికి దిన పత్రికలన్నిటికీ సగటున రోజుకు 10శాతం వంతున మాత్రమే న్యూస్ ప్రింట్ కేటాయించాలని నిర్ణయించారు ఈ నిర్ణయం తక్షణం అమలులోకి వస్తుంది. విదేశీ సూరకద్రవ్యాన్ని పొదుపు చేయవలసిన తక్షణావశ్యకత వల్ల పత్రికల యజమానులందరితో చర్చలు జరపడం సాధ్యంకాలేదని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు

నేపథ్యగాయకులు, సినీకవులకు కూడా ఇకముందు అవార్డులు

మద్రాసు, జనవరి 3 (యు ఎన్ ఐ)

ఆంధ్రప్రదేశ్‌లో ఏటా ఉత్తమ చిత్రాలకు అవార్డులు ఇచ్చే సందర్భంలో సినిమా పాటల రచయితలు, నేపథ్య గాయకులలో కూడా ఉత్తములుగా ఎంపికైన వారికి అవార్డులు ఇవ్వాలన్న విజ్ఞప్తిని ముఖ్యమంత్రి వి నరసింహారావు నిన్న అంగీకరించారు.

తెలుగు సినిమా కవులు పై బాక్ గాయకులు కొందరు. నేడు ఇక్కడ ఆంధ్ర ముఖ్యమంత్రిని కలసి. సానిదంగా విజ్ఞప్తి చేసిన మీదట ముఖ్యమంత్రి సమ్మతించారు.

బోధనా పద్ధతులపై మూడు రోజుల గోష్ఠి

హైదరాబాద్, జనవరి 3 (పి టి ఐ)

ఈ నెల 4 నుండి 6వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధనా పద్ధతులపై యూనివర్సిటీ స్థాయి గోష్ఠిని ఏర్పాటు చేస్తున్నది వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎ. ప్రభాకర్ రెడ్డి ఈ గోష్ఠిని ప్రారంభించుతారు. డాక్టర్ డి వి రెడ్డి ఈ గోష్ఠికి అధ్యక్షత వహించుతారు.

జోర్డాన్ నుండి భారతదేశానికి ఫాస్ఫేట్ ఖనిజం

అమ్మాన్ జనవరి 3 (రాయిటర్)

జోర్డాన్ ఈసంవత్సరం భారతదేశానికి 250వేల టన్నుల ఫాస్ఫేట్‌ను ఎగుమతి చేయగలదు, దాని విలువ 150 లక్షల స్టర్లింగ్‌లుఅనగా రెండుకోట్ల డెబ్బయిలక్షల రూపాయలుఉంటుంది

ఈ సందర్భంగా ఒప్పందం కుదిరిన దని జోర్డాన్ ఫాస్ఫేట్సంస్థ మేనేజర్ అబ్దుల్ హాబాబ్ అలమజారీ తెలిపారు.

అబాబ్ జలసంధి మీదుగా జోర్డాన్ ఈ ఫాస్ఫేట్‌ను భారతదేశానికి రవాణా చేస్తుందని ఆయన తెలిపారు.

ఈ నెల 15 నుండి కలకత్తా నుండి ఢాకాకు విమాన సర్వీసులు

కలకత్తా జనవరి 3 (పి టి ఐ)

ఈ నెల 15 నుండి కలకత్తా నుండి ఢాకాకు 119 సీటు గల బోయింగ్ 737 విమాన సర్వీసును ప్రవేశ పెట్టనున్నట్టు ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ అధికార ప్రతినిధి మొన్న తెలియజేశారు.

త్వరలో ఢిల్లీనుండి కలకత్తా ఢాకాల మీదుగా చిట్టగాంగ్‌వరకు విమాన సర్వీసు ప్రారంభిస్తామనికూడా ఆయన అన్నారు.

పై పట్టణాల మధ్య విమాన సర్వీసులు 1965లో భారత-పాక్ యుద్ధకాలంలో రద్దయినవి.

యుద్ధంలో పోరాడిన సైనికుల కుటుంబాల వారికి సహాయం

ప్రధాని హామీ: దేశ ప్రజలు కూడా ఆదుకోవాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 3 (పి.టి.ఐ, యు.ఎన్.ఐ)

దేశ గౌరవ ప్రతిష్ఠలను, పౌరుల సమగ్రతనూ పరిరక్షించడంలో ప్రాణాలొడ్డిన సైనికాధికారులు, సైనికుల కుటుంబాలను ఆదుకోవలసినదని దేశ ప్రజలకు ప్రధాని ఇందిరాగాంధీ విజ్ఞప్తి చేసారు

యుద్ధంలో మృతిచెందిన వారి కుటుంబాలవట్ల, గాయపడిన వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించడం అవసరమని ని న్న ఇక్కడ జరిగిన సన్మానసభలో ప్రసంగిస్తూ ఆమె అన్నారు

అటువంటి సైనికుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్వవిధ సహాయం అందజేస్తాయని ఆమె హామీ ఇచ్చారు.

సమాజానికి భారంగా తయారయ్యామనే భావం అంగవికలురైన సైనికులలో కలగడానికే ఆస్కారంలేని రీతిలో వీరిని ఆదుకోవాలని ఆయన అన్నారు వారు దేశసేవ పోరులు వారిలో ఎన్నడూ ఎట్టి అపోహలూ కలగకుండా చూకోనువలసిన బాధ్యత మనపై ఉన్నది. ఈ అంగవైకల్యాన్ని ఒక గర్వకారణంగా ఎంచుకోవాలి వైజ్ఞానిక సాంకేతిక రంగాలలో ఇంత అభివృద్ధి సాధించిన నేడు అవసరం అంగవైకల్యమనే భావానికే రావులేదని ఆమె అన్నారు

రెండు కాళ్ళు కోల్పోయిన ఒక విదేశ్ పైలట్ ద్వితీయ ప్రపంచయుద్ధంలో దాడులు జరిపి విజయసాధనకు తోడ్పడిన సంఘటనను ప్రధాని ఈ సందర్భంలో ఉదహరించారు.

సమైక్యాంధ్ర సంరక్షణకు ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు అవసరం

అడ్‌హాక్ పి. సి. సి. ఉపాధ్యక్షుడు అంజయ్య ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3

తెలంగాణా విదర్భ ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పాటుచేయడంలో దేశ సమైక్యత మరింత సంక్షుభితమవుతుందని పి సి సి అడ్‌హాక్ కమిటీఉపాధ్యక్షుడు శ్రీ టి అంజయ్య నిన్న ఇక్కడ ఒకప్రకటనలో ప్రకటించారు.

తెలంగాణా ప్రాంతానికి న్యాయం చేకూరగలదని పూర్వ నిజామమితి నాయకులు ఇచ్చిన హామీలు నెరవేరిపోలేదని అయిన వ్యక్తపరిచారు

మన్నెతిపదినిరిపించడం దుకు శ్రీ పి సుదర్శన్‌మోహన్‌కు అడ్‌హాక్ పి సి సి ఉపాధ్యక్షుడుగా ఎంపికైనందుకు శ్రీ టి అంజయ్యకు నిన్న ఇక్కడ సన్మానం చేసారు

భాషాప్రయుక్త రాష్ట్రాలుదేశానికి ప్రమాదకరమని, ఏదో ఒకరోజు ప్రధాని పీఠాన్ని విరిచివేసే తప్పదని శ్రీ టి అంజయ్య అన్నారు.

తెలంగాణా సమస్యలు పరిష్కారంకాకపోతే సమైక్య రాష్ట్రానికి మనుగడలేదని ఆయన హెచ్చరించారు

తెలంగాణా వ్యక్తి ముఖ్యమంత్రి అయినప్పటికీ తెలంగాణాకు న్యాయం జరుగకపోవడం దురదృష్టకరమని శ్రీ అంజయ్య అన్నారు.

మాజీ ప్రధానమితి నుండి ముగ్గురికే మంత్రి పదవులు ఇచ్చారనీ, వారికి సమర్థవంతంగా పనిచేసేశక్తులనీ ఇంకా కొందరు మాజీ ప్రధానమితి సభ్యులకే మంత్రి పదవులు ఇచ్చివుంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడారు

తెలంగాణా ప్రాంతం కాంగ్రెస్ వాదులు విడిపోవాలను విన్నవించి ప్రాంతీయ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలనీ తెలంగాణా ప్రాంతపు ముఖ్యమంత్రితో సమస్యలను పరిష్కరించకపోతే అంతకన్నా విధాతకరమైన పరిస్థితి మరోటి ఉండదని శ్రీ అంజయ్య అన్నారు

తెలంగాణాకు న్యాయం చేకూర్చడానికి ఆంధ్ర జాయకులు సిద్ధంగా ఉన్నారనీ అయితే ఈ తరుణంలో సమస్యల పరిష్కరించడంలో తెలంగాణాయాజకత్వం విఫలమయ్యేపక్షంలో ఆంధ్రా ప్రాంతం వారిని నిందించరాదని ఆయన అన్నారు.

తెలంగాణాకు న్యాయంచేకూర్చేందుకు ప్రధాని మనకు పూర్తి అధికారాన్నిచ్చారు అలాచేయకపోతే అది మనకప్పే అవుతుంది ఇంతవరకు ఒక్క వ్యక్తిపేరుల స్మారక చిహ్నాన్నైనా నిర్మించలేదు నగర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను జరిపించలేదు అని శ్రీ అంజయ్య హెచ్చరించారు

విధానసభ ఎన్నికలకు పోటీచేసేందుకు కాంగ్రెస్‌టికెట్‌కోసం పట్టులకొద్దులుగా దరఖాస్తులుపనున్నాయనీశాసనసభ్యులుఅయినవారు కాకపోయినా తెలంగాణా అభివృద్ధి కోసం కృషిచేయాలని ఆయనసూచించారు

తెలంగాణాప్రజల ప్రేమాభిమానాలున్న వారి దరఖాస్తులు తప్పకుండా పరిశీలిస్తామని శ్రీ అంజయ్య హామీ ఇచ్చారు

ఈ పౌరికి శ్రీమతి ఇందిరాగాంధీపేరుపై కాంగ్రెస్ తప్పకుండా విజయంసాధిస్తుందనీ అయితే తెలంగాణాసమస్య పరిష్కారంకానంతవరకు ఇలా ఎప్పుడు జరగడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

"మేము ప్రత్యేక తెలంగాణా కోరికను విడనాడామనడం సరికాదనీ అయితే తెలంగాణా ఏర్పాటు జరుగలేదనేదిమాత్రం సరిఐనదని తననన్నానికి సమాధానంగా శ్రీ పి సుదర్శన్‌మోహన్ అన్నారు

లాక్కాలికంగా సమస్యల పరిష్కారం ఈ సంఘటన జరిగి ది

పెద్దపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి హామీ

పెద్దపల్లి జనవరి 3

పెద్దపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు విషయంలో సరియైన నిర్ణయం తీసుకోనందుకు అవసరం చర్యలు గైకొంటానని ముఖ్యమంత్రి వి నరసింహారావు హామీ ఇచ్చారు

ఇటీవల ఇక్కడ ఏర్పాటయిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా హామీ ఇచ్చారు

రక్షణ నిధికై పెద్దపల్లి అలుగాలో సేకరించిన 38,504 రూపాయలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అందజేశారు

పెద్దపల్లిలో మరికొన్ని నిధులతో ఏర్పాటుకు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ జి కొక్కిరాపు హామీ ఇచ్చారు

అంతకు ముందు శ్రీ కొక్కిరాపు ఇక్కడ రెండు లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం జరుగనున్న ప్రమతి గృహానికి శంకుస్థాపన చేసారు 13 లక్షల 33 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన పెద్దపల్లి మండలపరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించారు

సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే తెలంగాణా సమస్యల పరిష్కారం కావాలనేది మొదటి నుండి తమ అభిప్రాయమని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ అన్నారు

పెద్ద నల్లూరాన్ పరిధిలో సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన సభలో శ్రీయుతులు సర్దార్ అలీఖాన్ చందర్ శ్రీ సాత్వన ప్రతాపకిశోర్ పాల్గొన్నారు.

పాకిస్తాన్‌లో పారిశ్రామిక వేత్తల నిర్బంధం

కరాచీ జనవరి 3 (యు ఎన్ ఐ)

పాక్ ప్రెసిడెంటు భుట్టో, అలీ భుట్టో తదితర పారిశ్రామికవేత్తలను గృహ నిర్బంధంలో ఉంచడంద్వారా నూతన సంవత్సర కార్యక్రమం ప్రారంభించారు

మూడేళ్ళ వ్యవసాయదారులకు భూమి పంపిణీ కార్యక్రమాన్నికూడా భుట్టో ప్రకటించారు ఒక పక్షంలగనిని జాతీయం చేసేం ఉత్తర్వుకూడా జారీ చేసారు

గృహనిర్బంధంలోఉంచిన పారిశ్రామిక వేత్తలు అహమద్ దావూద్, సుక్రుద్దీన్ పరీక్ దావూద్‌కు కొన్ని బ్యాంకులు గనులు, బీమా కంపెనీలు, పరిశ్రమలు. కెమికల్స్, పెట్రోలియం, ఎరువులు జాగరం కంపెనీలు ఉన్నాయి ఎలీకాకు సిమెంటు కెమికల్స్, టెక్స్‌టైల్ మిల్లులున్నాయి

భుట్టో జాతీయంచేస్తున్నట్టు ప్రకటించిన పక్షంలగనిని మాజీ ప్రెసిడెంటు అయూబ్ ఖాన్ అల్లుడు పరీక్ కెందినది

పక్షపాత అనుమతి లేనిది పరిశ్రమలను తొలగించరాదని ఫెడరేటీలు. పరిశ్రమల యజమానులను భుట్టో హెచ్చరించారు

తుంబావద్ద పోలీసు కాల్పులవల్ల ఒకనిమృతి

త్రివేండ్రం జనవరి 3 (యు ఎన్ ఐ) (పి టి ఐ)

తుంబారాకెట్ స్టేషన్‌వద్దజరిగిన సమావేశానికి పోలీసులకు మధ్య సంఘర్షణ జరిగినపుడు పోలీసులు కాల్పులు జరపగా తగిలిన గాయాల వల్ల ఒక బాలుడుమృతిచెందాడు

రాకెట్ స్టేషన్‌కు భద్రత కల్పించే నిమిత్తం సముద్రంలో కంచె వేయడాన్ని జాలరులు వ్యతిరేకించిన సందర్భంలో ఈ సంఘటన జరిగింది.

ఈ కంచె తాము చేపలుపట్టుకోవడానికి అడ్డంకంగా తయారవుతుందని జాలరులు బాధించారు, తత్ఫలితంగా రాకెట్ స్టేషన్ అధికారులు కంచెవేసేందుకు పోలీసురక్షణ అర్థించారు.

పోలీసుల భద్రతలో నేలపై ఉదయం కంచెవేయడం ప్రారంభించడంతో వేయి మందికిపైగా జాలరులు వారి కుటుంబీకులు ఈ పనిని నిరోధించేందుకు యత్నించగా ఈ సంఘటన జరిగి ది

పెద్దపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి హామీ

పెద్దపల్లి జనవరి 3

పెద్దపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు విషయంలో సరియైన నిర్ణయం తీసుకోనందుకు అవసరం చర్యలు గైకొంటానని ముఖ్యమంత్రి వి నరసింహారావు హామీ ఇచ్చారు

ఇటీవల ఇక్కడ ఏర్పాటయిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా హామీ ఇచ్చారు

రక్షణ నిధికై పెద్దపల్లి అలుగాలో సేకరించిన 38,504 రూపాయలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అందజేశారు

పెద్దపల్లిలో మరికొన్ని నిధులతో ఏర్పాటుకు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ జి కొక్కిరాపు హామీ ఇచ్చారు

అంతకు ముందు శ్రీ కొక్కిరాపు ఇక్కడ రెండు లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం జరుగనున్న ప్రమతి గృహానికి శంకుస్థాపన చేసారు 13 లక్షల 33 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన పెద్దపల్లి మండలపరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించారు

సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే తెలంగాణా సమస్యల పరిష్కారం కావాలనేది మొదటి నుండి తమ అభిప్రాయమని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ అన్నారు

పెద్ద నల్లూరాన్ పరిధిలో సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన సభలో శ్రీయుతులు సర్దార్ అలీఖాన్ చందర్ శ్రీ సాత్వన ప్రతాపకిశోర్ పాల్గొన్నారు.

స్వయంపోషకత్వ సాధనకై స్వదేశీ ఉద్యమం పునరుద్ధరణ

కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం అధ్యక్షుడు అర్జున్‌అరోరా ప్రకటన

న్యూఢిల్లీ జనవరి 3 (యు ఎన్ ఐ)

మన దేశం స్వయం పోషకత్వం సాధించడానికి వీలుగా స్వదేశీ ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించాలని పార్లమెంటు సభ్యుడు, కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం అధ్యక్షుడు శ్రీ అర్జున్ అరోరా సోషలిస్టు ఫోరం కోరాలని కోరారు

విదేశీ సహాయంపై ఆధారపడడం వల్ల అత్యంత విపత్కర సమయంలో రాజకీయంగా ఇతర రాజకీయం ఎదుర్కొన్న సమస్యల గురించి ప్రజలు తెలుసుకోవాలని ఆయన అన్నారు

దేశ భద్రత, తదితరుల సహకారంతో వరి పిల్లలో స్వదేశీ ఉద్యమాలు నిర్వహించాలని శ్రీ అరోరా తన కోరికను అడిగారు

ఈ నెల 6వ తేదీన తెలంగాణా పి.సి.సి. కార్యవర్గ సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 3

గత మూడు నెలలో తెలంగాణా సమస్యలపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదో ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావు వివరించిన అనంతరం తెలంగాణా ప్రాంతం అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం ఈ సమస్యల పరిష్కారానికి తన అభిప్రాయాలు తెలియజేసుందకు ని పి సి సి ఉపాధ్యక్షుడు శ్రీ టి. అంజయ్య నిన్న ఇక్కడ విలేకరుల సమావేశంలో అన్నారు

తెలంగాణా ప్రాంత పి సి సి అడ్‌హాక్ కమిటీ కార్యవర్గ తొలి సమావేశం నిన్న ఇక్కడ జరిగింది

తెలంగాణా సమస్యలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించిన ముఖ్యమంత్రి వల్చే సమావేశంలో పాల్గొనగా రనీ తిరిగి క

జనవరి 8 నాటికల్లా జిల్లా అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీల నియామకం

6, 7 తేదీలలో నగరంలో జిల్లా నాయకుల సమావేశాలు

హైదరాబాద్ జనవరి 3 (యు ఎన్ ఐ)

ఆంధ్రప్రదేశ్‌లోని మిత్రం 28 జిల్లాలకు పాత కాంగ్రెస్ కమిటీ స్థానే కొత్త అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీలను నియమించనున్నట్లు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ మొహమ్మద్ ఇస్మాయిల్‌తో అధికారం ఇచ్చారని జనవరి 8 వరకల్లా జిల్లా అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీల నియామకం ఎరుగగలదని అడ్‌హాక్ కమిటీ కార్యదర్శి శ్రీ ఎం వి కృష్ణారావు నేడు ప్రకటించారు.

జనవరి 6,7 తేదీలలో జిల్లా కాంగ్రెస్ నాయకుల సమావేశం నగరంలో ఏర్పాటు చేస్తారని ఆయన ప్రకటించారు.

ఈ సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షులు జిల్లాకాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆయా జిల్లాల పార్లమెంటు సభ్యులు, ప్రదేశ్ అడ్‌హాక్ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు హాజరవుతారని శ్రీ కృష్ణారావు తెలిపారు.

పార్టీకి దిన కొందరు ముఖ్యులు కూడా సమావేశానికి ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు.

సమావేశాల కార్యక్రమం కిందివిధంగా ఉన్నది.

జనవరి 6: 8 నుండి 5 గంటలవరకు తెలంగాణ జిల్లాలు 6 నుండి 8 గంటలవరకు సర్కారు జిల్లాలు

జనవరి 7: 9 నుండి 11 గంటల వరకు రాయలసీమ జిల్లాలు ఒంగోలు, నెల్లూరు

ప్రాంతాలవారీగా సమావేశాల అనంతరం ఎ పి సి సి అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు జిల్లా అడ్‌హాక్ కమిటీలకు తుది రూపునివ్వడానికి ముందు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులను వ్యక్తిగతంగా కలుసుకొని మాట్లాడుతారు.

పారిశ్రామిక ప్రాంతంగా కొత్తగూడెం అభివృద్ధికై అభ్యర్థన

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం, జనవరి 3

సింగరేణి పరిశ్రమల సమస్యలు అనేక కార్మిక సమావేశం ఇటీవల శ్రీ శేషగిరి భవన్‌లో జరిగింది. డాక్టర్ రాజబహదూర్ గౌడ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఇటీవల పాకిస్తాన్ యుద్ధంలో ధైర్య స్థయిర్యాలు వదర్శించి భారత విజయానికి తోడ్పడిన జవానుకు సమావేశం తమ జోహార్లర్పించినది మరణించిన వీర సైనికుని కుటుంబానికి సంతాపం తెలియచేసారు

వర్తమాన కార్యదర్శి శ్రీ ఎం కొమరయ్య వారికి నివేదిక సమర్పించారు సమావేశానికి తుదకుగా పాల్గొంటున్న కార్యకర్తలను ఆయన పరిచయం చేశారు

కార్మికులకు 8 1/8 శాతం బోనస్‌ను అమలు చేయవలసిందిగా సింగరేణి యాజమాన్యాన్ని సమావేశం కోరింది గనుల అభివృద్ధిని గూర్చి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వేయమించిన ఉన్నతాధికార సంఘం రిపోర్టు పై చర్చ జరిగింది సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది కొత్తగూడెం పరిశ్రమను అధికంగా ఉన్న కొత్తగూడెం ప్రాంతాన్ని పారిశ్రామికంగా సత్వరాభివృద్ధి చేయాలని ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు ఉద్యోగ విరమణద్వారా కార్మికులు నిర్బంధితులే ఉద్యోగాలనివ్వాలని సమావేశం తీర్మానం ఆమోదించింది

అధికోత్పత్తికాగానే సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు గైకొంటుందని, మాతనంగా బోనస్సులను త్వరితంగానే సమావేశం కోరింది

ఈ సభకు వారు సింగరేణి కాంటరీస్ కార్మిక సమ కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికైనారు

అధ్యక్షుడు: డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ఉపాధ్యక్షులు: శ్రీ వి గంగారాం: శ్రీ మోహన్ కార్యదర్శి: శ్రీ ఎం భాస్కరరావు

సహాయ కార్యదర్శి: శ్రీ ఎం కొమరయ్య సహాయ కార్యదర్శులు: శ్రీ కె రాజేశ్వరరావు శ్రీ ఎం సూర్యారావు

అర్థనైజింగ్ కార్యదర్శులు: శ్రీ కె శంకర్ శ్రీ కె రాములు కోశాధికారి శ్రీ అమీర్ ఖాన్

సభ్యులు: శ్రీ కుడుపు చిదిశం రాజయ్య ఎస్ కె. కరీముద్దీన్ సూత్ర సర్వయ్య వి వెంకయ్య: గుండా అంజుస్ కొమ్ము కుమ్మయ్య. కనకుంటు పీరం. ఎమ్ బాలయ్య ఎమ్ బాలయ్య, బిలాల్ సర్వర్ ఉన్నారు. నరసిం హారావు వి రాములు

కార్యదర్శి శ్రీ వి రాజేశ్వరరావు సమస్త సమస్యలు వివరించారు

OSMANIA MATRIC

Candidates who intend to take the Matriculation Examination of the Osmania University in April, 1972 are advised to join us at their earliest in the New Sections started a fortnight back. Separate classes for boys, girls and employees are running in full swing. Media provided: English, Telugu Hindi and Urdu. The course comprises five simple subjects. Minimum age required for boys 15 years and for girls 13. Candidates from Districts may take Postal tuition or Affiliation.

OSMANIA P.U.C.

Girl candidates who wish to take the P.U.C (Arts) examination (English medium) of the Osmania University in April, 1972 may join us even now and make up by working hard. Classes running in full swing.

ANDHRA MATRIC

Candidates who intend to take the Matriculation examination of the Andhra University in Sept., 1972 are advised to join us in the Postal or Affiliated category on or before 15.1.1972 Media: English, Telugu, Hindi and Urdu. Languages: Telugu Hindi, Arabic, Urdu Tamil, Kanarese, Marathi etc., etc. Minimum age required by Sept., 1972 is 14 years. T.C is not insisted upon in certain cases.

NOTE: Our Office and Book-Stall will remain open on 8th and 9th Jan., 1972 from 11 a.m. to 4 p.m. to facilitate admission etc.

PEOPLE'S TUTORIAL COLLEGE
Gunfoundry Road Hyderabad

మనపై పాకిస్తాన్ తిరిగి దాడికిదిగే సూచనలు లేవని కాండెత్ ప్రకటన

లూధియాన, జనవరి 3 (యు ఎన్ ఐ)

భారతదేశంపై తిరిగి దాడికి దిగడానికి పాకిస్తాన్ సిద్ధపడుతున్న సూచనలు ఏమీ కన్పించడంలేదని ప్రభుత్వం తగు నిర్ణయాన్ని తీసుకునేవరకూ భారత సైన్యాలు అత్యధిక సాంసిద్ధతలో ఉండవలసి వస్తుందని లెఫ్టినెంట్ జనరల్ కె పి కాండెత్ నిన్న పత్రికా ప్రతినిధులకు తెలియ చేశారు.

భారత సైన్యం ఆక్రమించుకున్న ప్రాంతాలను వేటిని పాకిస్తాన్ తిరిగి ఆక్రమించుకునే అవకాశాలేవీ సాధారణంగా జరిపే గగనతలదాడులు సహా సరిహద్దులో అదనంగా బైపిస్ సైనిక సంబంధమైన ఏమీ కన్పించడం లేదనికూడా కాండెత్ తెలిపారు

లెఫ్టినెంట్ జనరల్ కాండెత్ ఇక్కడికి దగ్గరలో పనాజ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ మైదానంలో ఆయనకు మర్యాదగా స్వాగతం చెప్పారు జనరల్ కాండెత్ ఢిల్లీ బాబాదీ బంగ్లాదేశ్ తిరుబాబాదీ అని ప్రజలు నినాదాలు చేశారు

18నెలల్లో స్కూటర్ల ఫ్యాక్టరీ ఏర్పాటు

కేంద్రమంత్రి మొయినుల్‌హక్ చౌదరి ప్రకటన

కలకత్తా, జనవరి 3 (పి టి ఐ)

మరో 18 నెలల్లో స్వతంత్రవ్యవస్థ కాలంలో స్కూటర్ల ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయగలదని కేంద్ర పారిశ్రామిక శాఖ మంత్రి మొయినుల్‌హక్ చౌదరి చెప్పారు

స్వాతంత్ర్యానికి ఒకస్కూటర్లు అప్పాక్షలో ఉత్పత్తి కాగలవని నిన్న ఒక్కడ ఒక సమావేశంలో ప్రకటించిన అయన తెలిపారు

రక్షణనిధి విరాళాలకై కాసన సభ్యుడు ప్రభాకరరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 3

ముఖ్యమంత్రి విజ్ఞప్తిని పురస్కరించుకొని రక్షణనిధికి ఎక్కువ విరాళాలు ఇవ్వవలసిందిగా ఉపాధ్యక్షులు అధ్యక్షులు ప్రజాప్రతినిధులకు ఆహ్వానం పంపుతున్నట్లు శాసనసభ్యుడు శ్రీ కె ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు

ఇటీవలియుద్ధంలో మరణించిన వీరోచిత పోరాటాన్ని గురించి శ్రీ ప్రభాకర్‌రెడ్డి వివరించారు

దేశరక్షణకోసం పోరాడి సర్వస్వం త్యాగం చేసిన వారి కుటుంబాలకు ఈ సహాయపడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు అయన అన్నారు

ఈ నెలలో ప్రధాని హైదరాబాద్ రానున్న సందర్భంగా మార్కెట్ కమిటీ వారు రెండులక్షల రూపాయల చెక్కునిధి విరాళంగా ఇవ్వాలని నిర్ణయించినది వర్తకులకు విరాళాల కోసం విజ్ఞప్తి చేసిన మీదట లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వడానికి రాష్ట్ర ధాన్యం వర్తకుల సంఘం అంగీకరించినట్లు సికింద్రాబాద్ ధాన్యం వర్తకుల సంఘం అంగీకరించారు

నిజామాబాద్ ధాన్యం వర్తకుల సంఘం పదివేల రూపాయలను అందించనున్నట్లు వారి గాయల పక్షుల సంఘం 50వేల రూపాయలను విరాళంగా ఇవ్వడానికి నిర్ణయించారు

ఈ సమావేశానికి మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ అధ్యక్షత వహించారు

విద్యాసంస్థల ఆస్తులపై హక్కుపట్ల వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమం

అఖిలభారత హిందూమహాసభ నిమ్మేళనం తీర్మానం

హైదరాబాద్, జనవరి 3 (పి టి ఐ)

అనుచిత ప్రాధమిక హక్కులూ, తదితర ప్రాధమిక హక్కులూ రద్దుచేసే అవకాశాన్ని కలిగిస్తూ ఇటీవల ప్రభుత్వం తలపెట్టిన రాజ్యాంగచట్టం నివారణలో మైనారిటీ మతపరులు నిర్వహించే విద్యాసంస్థల ఆస్తులపై ప్రాధమిక హక్కులకు మినహాయింపు ఏర్పరచి అత్యధికసంఖ్యాకులైన హిందువులు నిర్వహించే విద్యాసంస్థల అనుభవాలపై ప్రాధమిక హక్కులకు మినహాయింపు ఏర్పరచి అత్యధికసంఖ్యాకులైన హిందువులు నిర్వహించే విద్యాసంస్థల అనుభవాలపై ప్రాధమిక హక్కులకు మినహాయింపును ఏర్పరచకపోవటంపట్ల ప్రభుత్వం దూరదృష్టి లేనిదని "వివక్షతారోపణ"ని హిందూమహాసభ నిన్న ఖండించింది.

మూడురోజులుగా ఇక్కడ జరిగుతున్న అఖిలభారతహిందూమహాసభ నిమ్మేళన సమావేశాలలో నేడు జరిగిన చివరి సమావేశంలో ప్రభుత్వ "వివక్షతారోపణ"ని ఖండిస్తూ ఒకతీర్మానం ఆమోదించారు

ఈ ప్రభుత్వచర్యను వ్యతిరేకిస్తూ చట్టబద్ధమైనరీతిలో హిందువులందరూ ఆందోళన చరపాలనికూడా ఈ నిమ్మేళనం వారో తీర్మానంలో విజ్ఞప్తి చేసింది

ఐక్యరాజ్యసమితి అసమర్థత

బంగ్లాదేశ్‌లో బెంగాలీలపై ముఖ్యంగా హిందువులపై పాకిస్తానీ సైనిక పాలకులు జరిపిన సామూహిక హింసాకాండనూ ఇతర అత్యాచారాలనూ ఐక్యరాజ్యసమితి ఖండించకుండా ఉండడం సమితి అసమర్థతకు నిదర్శనమని సమితి మానవహక్కుల విభాగానికి గౌరవించలేక పోయింది అగ్రహం వెలుబుచ్చారు హిందూ మహాసభ నిమ్మేళనం మరో తీర్మానాన్ని ఆమోదించింది

ముఖ్యమంత్రికి అభినందనలు

రాష్ట్రంలో అరవింద విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని ప్రభుత్వం నిశ్చయించినందుకు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావును అభినందిస్తూ ఈ నిమ్మేళనం మరో తీర్మానం ఆమోదించింది

భారత ప్రభుత్వం సంస్కృతవిశ్వవిద్యాలయాన్ని, ఆయుర్వేద విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలనికూడా నిమ్మేళనం ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేసింది

హోచిమిన్ మార్గంపై భారీయెత్తున అమెరికా విమానాల బాంబులదాడి

సైగాన్ జనవరి 3 (యు పి ఐ)

గడచిన సంవత్సరాంతంలో 24 గంటలపాటు యుద్ధరంగాన్నే చిలోనూ పాటించి శాంతి విరమణను అవకాశంగా తీసుకొని వియత్నాం పొరుగున ఉన్న లావోస్‌లోని హోచిమిన్ రోడ్‌పై గత కొన్నినెలలుగా ఎన్నడూ లేనంతగా బి 52 స్టాండ్ ఫోర్ అమెరికా విమానాలు 11 వరసలలో దాదాపుగా 99 టన్నుల బాంబులు వేశాయని తెలిపారు విమానాలు వియత్నామ్ సైన్యానికి తెలిసిన రహస్యాలను అవాంఛనీయరాష్ట్రాలకు నిలవలేనిస్థితిలోకి నెట్టివేసిన స్థితిలోకి ధ్వంసం చేశాయని అమెరికా సైనిక అధికారి ప్రతినిధి ఒకరు తెలియజేశారు

నూతన సంవత్సరాంతానికి ముందు రోజులలో ఉత్తర వియత్నాం వరుసగా రక్షణస్థావరాలు తమపై దాడి జరిపిన 19 అమెరికన్ విమానాలను ధ్వంసం చేసినట్లు రష్యా 1972 పొరబాటైన తర్వాత అమెరికా వి పిన వ్యయంచోటి బాంబరీ విమానాన్నికూడా కాల్చివేశారని అమెరికా వెబ్‌సైట్ దిలానిలేదని శ్రీ వైన్ ఎన్ సి గుండర్‌ను యుద్ధభేరిగా వర్ణించుకున్నామని హనోయ్ రేడియో ప్రకటించింది అయితే హనోయ్ ప్రకటనలపై అమెరికా ఎట్టి విమర్శలూ చేయలేదు

చందన్‌వాడిలో "సూర్యకళా మందిర్"

హైదరాబాద్ జనవరి 3

గోషామహల్ ప్రాంతంలోని చందన్‌వాడిలో "సూర్యకళా మందిర్" నూతన కార్యవర్గ సభ్యులుగా ఇటీవల ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు

అధ్యక్షులు శ్రీ కె నరసింగరావు కార్యదర్శులు: శ్రీ ఎస్ లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ కె హరిహర్ రావు సంయుక్త కార్యదర్శి శ్రీ కె వేదనూదన్ పాంస్కృతిక కార్యదర్శి: శ్రీ ఎ సూర్యనారాయణ వ్యాయామ కార్యదర్శులు: శ్రీ కె మనీశ్యామ్‌రావు శ్రీ ఎస్ సుధేశ్వర్;

సభ్యులు: శ్రీయుతులు జి తుకారాం కె సుదర్శన్ వి సర్వింగ్‌రావు ఎస్ రాజ్‌లాల్, వి సర్వింగ్‌రావు.

రాష్ట్రంలో వ్యవసాయ పథకాలకు అంతర్జాతీయ సంస్థ రుణసహాయం

విశాఖపట్నం, జనవరి 3 (యు ఎన్ ఐ)

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయాభివృద్ధి పథకాలకై ఆర్థికసంపత్తి సమకూర్చేనిమిత్తం 240 లక్షల డాలర్ల మేరకు సహాయం అందజేయడానికి అంతర్జాతీయాభివృద్ధి సంస్థ అంగీకరించినది

మొదటి సారి పనులు సిద్ధంచేయడానికి, ట్రాక్టర్ల విడిభాగాలకొనుగోలుకూ ముందస్తు చెల్లింపుకై ఆ మొత్తాన్ని ఉపయోగిస్తారు. ఆ పథకంక్రింద దిన్న రైతులకిచ్చే రుణాలు 10 వేలరూపాయలను మించరాదనీ నిబంధనఉన్నది తీసుకొన్న రుణాలను తిరిగి తొమ్మిదిన పథ్నాలుగు ఏళ్లలో చెల్లించాలి

అసెంబ్లీ ఎన్నికలలో పోటీకి స్వాతంత్ర్య యోధుల సంకల్పం

త్వరలో ఢిల్లీకి ప్రతినిధివర్గాన్ని పంపాలని నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 3

రాబోయేవిధానసభ ఎన్నికలకు అధికార కాంగ్రెస్ అభ్యర్థులతో రాష్ట్రంలోని స్వాతంత్ర్యయోధులు తగిన పాత్రనివ్వాలనీ ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య యోధుల సమాఖ్య కోరుతున్నది ఈ నిర్ణయంగా సమాఖ్య అధ్యక్షులు శ్రీ పి తిమ్మారెడ్డి అధ్యక్షత్వంలో ఆదివారం మండలి కూడుకున్న పరిపాలక వర్గం త్వరలో ఢిల్లీ వెళ్లి నాయకులు శ్రీ కె బ్రహ్మానందరెడ్డిని కాంగ్రెస్ అధ్యక్షులు డి సంజీవయ్యను, ఇతర కేంద్ర నాయకులను కలుసుకొనగలరు

ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య యోధుల సంఘం ప్రధాన కార్యదర్శి వి ఎల్ నరసింహారావు పత్రికా ప్రతినిధులకు ఈ సమాచారాన్ని తెలిపారు.

సగరంలో అరవింద విశ్వవిద్యాలయం ఏర్పాటుకు విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3

రాష్ట్రంలోని అరవిందుని అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకియాలనే యోచనపట్ల పట్టికసర్కారు కమిషన్ అధ్యక్షులు శ్రీ శంకరరెడ్డి హర్షాన్ని వ్యక్తపరిచారు

ఈ విశ్వవిద్యాలయస్థాపనకు పాండిచేరి సాంస్కృతికరంగాలలో పరిపక్వంలో తగిన వాతావరణంఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు

ఈ విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయవలసిందిగా ముఖ్యమంత్రికి శంకరరెడ్డి విజ్ఞప్తిచేశారు

ఉస్మానియా గాడ్యుయేట్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మూడు దినాలక్రిందట సమావేశమవడాన్ని ఆయన కోరారు

విద్యాంగంలో తీవ్రవరుకోరుకున్న రోజులో అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయడం ఎంతో హర్షదాయకమనీ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు అవకాశముగా విద్యాలయంగలో శాస్త్రవాతావరణం ఏర్పడగలదనీ ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు

హెచ్చుఓవర్ డ్రాఫ్టుల దుష్ప్యారాష్ట్రంలో కొత్త పథకాల వాయిదా

రాష్ట్రఆర్థికమంత్రి అనగానిభగవంతరావుప్రకటన

నెల్లూరు, జనవరి 3 (పి టి ఐ)

రాష్ట్రంలో ఇరవయ్యవ పథకంలో అదనంగా ఎక్కువ పథకాలు చేపట్టే వీలు లేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నిన్న పొన్నూరు సమితి ఏర్పాటు చేసిన సభలో పాల్గొని సూచించారు

ఉన్నతికి రాష్ట్రం 8 కోటు ఓవర్ డ్రాఫ్టులు తీసుకున్నదనీ, ఇదివరలో నిర్ణయించుకున్న కార్యక్రమాలు పూర్తి చేయటానికే వచ్చే మార్చిలోగా మరో 15 కోటు ఓవర్ డ్రాఫ్టులు తీసుకోవలసియున్నదనీ అందువల్ల అదనపు కార్యక్రమాలు చేపట్టే వీలు లేదని ఆయన అన్నారు

సమితి అధ్యక్షుడు శ్రీ మన్నవపనేని శ్రీనివాసరావు సభలో మంత్రికి స్వాగతం పలుకుతూ చేసిన ప్రసంగంలో నెల్లూరు వద్ద రేలు మార్గంపై ఓవర్ బిడ్జి నిర్మించాలనీ స్థానిక అన్నతిని పెద్ద స్థాయి అన్నతిగా మార్చాలనీ చేసిన విజ్ఞప్తికి సమాధానంగా మంత్రి పై విషయం చెప్పారు

సనత్‌నగర్‌లో స్వచ్ఛంద పథకాల విద్యాకేంద్రం స్థాపన

హైదరాబాద్, జనవరి 3

నగరంలోని సనత్‌నగర్‌లో ఈ నెల 16 తేదీన స్వచ్ఛంద పథకాల విద్యా కేంద్రానికి విప్ర్ ఎరిక్ ఎ విల్‌రెవ్ ప్రారంభోత్సవం చేస్తారు

వెర్లిన్ మెథడిస్ట్ చర్చి ఆవరణలో ఈ కేంద్రాన్ని నిర్వహిస్తారు.

ఈ కేంద్రంలో విద్యార్థిపాలు ఏర్పాటునకై విప్ర్ మిడ్‌లాండ్ 15 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు

ఈ విద్యాలయ అధికారి శ్రీ ఎ జి పోలను దర్శన ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు

ఎలక్ట్రానిక్ పరికరాల శిక్షణ కోర్సుకు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3

ఎలక్ట్రానిక్ పరికరాల తయారీలో ఉపయోగించడానికి సంబంధించిన తొమ్మిది నెలల శిక్షణకార్యక్రమానికి సికింద్రాబాద్‌లోని నిజాం, అలావుద్దీన్ పాలిటెక్నిక్ సంస్థలో పాలిటెక్నిక్ విద్యాశాఖామంత్రి ఎ. మదన్ మోహన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సంస్థకు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం ఇవ్వగలదని మంత్రి వాగ్దానం చేశారు.

ఈ పాలిటెక్నిక్ సంస్థాపకత్వాన్ని గౌరవ కార్యదర్శి, ప్రొఫెసర్ వాకిటూర్ రహమాన్ మంత్రికి స్వాగతంచెప్పారు. దీనిలో తరువాత ఇరవైమంది అభ్యర్థులకు శిక్షణ ఇస్తారు. దీని ప్రిన్సిపాల్ కెప్టెన్ మహ్మదీ గౌడ్ జాతీయరక్షణనిధికై మూడు వందల రూపాయల విరాళాన్ని మంత్రికి అందజేశారు.

సికింద్రాబాద్ పౌరసంఘం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, జనవరి 3

సికింద్రాబాద్ పౌరసంఘం కార్యవర్గ సభ్యులుగా క్రింది వారిని సంప్రతి చేశారు.

శ్రీయుతులు నారాయణరావు మహేందర్‌కర్ (అధ్యక్షులు) వై. వెంకయ్య ఇ. మహాంకాళి, జె. పి. నారాయణ్ (ఉపాధ్యక్షులు) ఎ. సర్దార్‌సింగ్, టి. శివలింగం (ప్రధాన కార్యదర్శులు) ఎ. అంబాదాసరావు (అర్థనైజింగ్ కార్యదర్శి) ఎమ్. శ్యామ (కోశాధికారి)

శ్రీయుతులు ఎస్. రామదాస్, ఎమ్.వి. కుమార్, జి. హరినారాయణ్, వి. సత్యనారాయణ, ఇ. రాజయ్య, ఎమ్. రామచంద్రయ్య, ఇ. మైకేల్, వి. శ్రీరాములు, ఎస్. సాంబమూర్తి, జి. శంకర్‌సింగ్, ఇ. మార్కండేయ, నలికే నాగేంద్రరావు, మక్కల శ్రీశైలం (ఇతర సభ్యులు)

శ్రీ నాగిరెడ్డిపాలరావు, శ్రీమతి నరోజిని పల్లారెడ్డి, శ్రీయుతులు కె. ఎస్. వారాయణ, వై. ఎస్. రావు, డి. రామలాల్, పి. విశ్వనాథరావు, ఎస్. ఆర్. వెంకటేశం (సలహాదారులు)

డాక్టర్ సారాభాయ్ స్మృతికి అణుశక్తిశాఖ ఉద్యోగుల నివాళులు

బొంబాయి, జనవరి 3 (పి.టి.ఐ)

డాక్టర్ విక్రమ్ సారాభాయ్ మృతి తమకు వ్యక్తిగతమైన నష్టమని అణుశక్తి శాఖ ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న శాస్త్రజ్ఞులు, ఇతర సిబ్బంది అభిప్రాయపడ్డారు.

"డాక్టర్ సారాభాయ్ మృతికి దేశమంతా సంతాపం తెలియజేస్తోంది. అయితే అణుశక్తి విభాగంలో పని చేస్తున్న మాఅందరికీ ఆయన మృతి వ్యక్తిగతమైన నష్టం ఆయన లోకలని పనిచేసేభాగ్యం మాకు కలిగింది పట్టుదల, స్ఫూర్తిగల ఆయన నాయకత్వం మాకు ఎంతో ప్రయోజనాన్నిచ్చింది" అని వారు ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

వేములవాడ కాంగ్రెస్ సోషలిస్టు ఫోరమ్

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, జనవరి 3

వేములవాడలో కాంగ్రెస్ పోరవిపర్ సోషలిస్టిక్ శాఖకొత్త స్థానం ఆరంభించింది. దీనిని పేర్కొన్న వారితో ఒక అధిక పాక్ కమిటీ ఏర్పాటు చేశారు.

కనీ నష్టం: శ్రీయుతులు టి.రాంమోహన్, టి.వి.ఆర్. సుధాకర్‌రావు.

కార్యకర్తలుగా శ్రీయుతులు గుమ్మి వుల్లయ్య, ప్రభాకరేంద్రమోక్ష. సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు వి. ప్రభాకర్, పి. పాపయ్య. కోశాధికారి శ్రీ కోటగిరి చంద్రమోక్ష ఎన్నికైనారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

(సిటీ సర్కిల్)

విద్యుత్ వినియోగదార్లకు గమనిక

మీకు విద్యుత్ సరఫరా సమస్యలన్నిటికీ ఎలక్ట్రిసిటీ కంట్రోల్ రూమ్ నెం. 82051 కి ఫోన్ చేయండి.

(24 గంటలు పనిచేయును)

డాక్టర్ చౌహాన్‌ను సంప్రదించండి

48 సంవత్సరాలు విజయవంతంగా ఖ్యాతిగాంచిన ప్రైవేటు (గవర్నమెంట్ రిజిస్టర్డు) స్త్రీ పురుషుల అంతరంగిక వ్యాధుల చికిత్సలో సిద్ధహస్తులు మూత్రపిండాల్ని మూత్రనళికని పొందడానికి లాక్షణియ పైన పరిక్షపొందండి సమయాలు ఉ 8 నుండి మ 1-00 వరకు 4-00 నుండి రాత్రి 9 గంటల వరకు మేనేజరును కలవండి

కుర్జీప్ మెడికల్ హాల్

Estd: 1947

ముక్తరంజాహిరోడ్ ముషీరాబాద్ మార్కెట్ వద్ద ఏవియేటర్ థ్రిల్స్ ఎదుట హైదరాబాద్ ఫోన్: 62287

(Khan & Sons)

నేడే నువ్వసిద్ధ జ్యోతిశ్శాస్త్రవేత్తయగు

పండిత ఆర్.శక్తివాలా

తాంత్రిక మీ బాధలు బాధలకు విపరీతముగా దప్పి వారివల్ల గొప్ప లాభము పొందండి పండిత ఆర్ శక్తివాలా మీ హస్తమును చూచి మీకు ముందు రాబోవు కష్టములు బాధలని ఎలా యెదుర్కొనవలయునో లేక బాధలని జయించవలయునో దప్పి మీకు గొప్పగా సహాయపడెదరు

మాంత్రిక చికిత్స

సంతానములేని దేవతలకి భానుమతి పేరాని బాధలు అలుమగల మధ్య కలహములు కోర్టులో జయాపజయములు గర్భరక్షణ మనశ్శాంతి అన్ని విధమంత్రిక లోపములకు సమస్త దీర్ఘవ్యాధులకు గ్యారంటీతో సమయము చేయబడును

ఒక్కసారి సంప్రదించితే మీకే తెలుసు కొనగలరు

ఆదివారాలు సెలవులలోకూడా ఆఫీసు పని చేస్తుంది

సంప్రదించు సమయం:
ఉదయం 8-00 నుండి 12-00
సాయం 4:00 నుండి 8-00 గం

ఆర్. ఎస్. శక్తివాలా

జ్యోతిష్యాలయం రూం నెం. 1
పాత పబ్లిక్‌గార్డెన్ రోడ్ బాంబర్లి, హైదరాబాద్

Khan & Sons

సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్

(భారత ప్రభుత్వ సంస్థ)

ఆంధ్రప్రదేశ్ నిజామాబాద్ జిల్లా, సారంగపూర్ సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఎడ్రెస్ ఇతర అర్థనైజేషన్ స్థానాలు సర్వ హక్కులకు రిజిస్టర్ కంట్రాక్టులకు సీల్డ్ టెండర్లు కోరుచున్నారు

ఇతరవివరాలతోపాటు (రావసుయివ్వని) సైకిలు ద్వారా 10- లిల్లింది టెండర్ పాత్రాలు జూనియర్ స్టోరేజ్ అండ్ ఇన్ స్పెక్షన్ ఆఫీసర్, సెంట్రల్ వేర్‌హౌస్ సారంగపూర్, నిజామాబాద్ (ఆంధ్ర) నుండి 1-1-72 వరకు పొందవచ్చును టెండర్లు సెంట్రల్ వేర్‌హౌస్ సారంగపూర్, నిజామాబాద్ (ఆంధ్ర) 10-1-72 తేదీ సాయంత్రం 5-00 గంటల వరకు అందజేయవలెను సదరు టెండరు 11-1-72 తేదీ ఉదయం 11-00 గంటలకు తెరువబడును

davp: 753(28)/71

నోటీసు

1962 ఆంధ్రప్రదేశ్ నాన్ టీచింగ్ కంపెనీల చట్టం క్రింద 1969 భారత కంపెనీల చట్టం 25వ సెక్షన్ నిబంధనలు ప్రకారం పేర్కొన్న వ్యక్తులు పైకి తెలుగులో ఎరియు లిమిటెడ్ ప్రమోటర్లుగా తమ పేర్లు కొడుగా పేర్కొన్న అసోసియేషను పరిమితలయబిలిటీతో పేరుతో "లిమిటెడ్" "ప్రైవేట్ లిమిటెడ్" పదములు, లేకుండా రిజిస్టరు చేసేందుకు లిమిటెడ్ కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నాన్ బ్యాంకింగ్ కంపెనీల రిజిస్ట్రారు హైదరాబాద్ వారి ద్వారా దరఖాస్తులు పెట్టుకున్నారు భారీ గ్రామీణ పరిశ్రమలు నెలకొల్పుట సామాజిక సేవ వేయట సమాజావళాళ కల్పన ద్వారా సర్వోదయ సమాజ స్థాపనకు పాటుపడుట సదరు సంస్థల వ్యవహారయత్నము వారి మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ఆయా సంస్థల ఈ దిగువ పేర్కొనబడిన వ్యవహారాలలో మూడవ వచ్చును పై దరఖాస్తుల విషయంలో అభ్యంతరమున్న వ్యక్తులు కంపెనీల అసోసియేషన్లు తమ అభ్యంతరములు నేటి నుండి రోజు లోగా హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలశాఖ డివ్యూటీ కార్యదర్శికి ఆంధ్రప్రదేశ్ బ్యాంకింగ్ కంపెనీల రిజిస్ట్రారు 4-1-288, సాలార్‌జంగ్ బేగంపేట హైదరాబాద్-16లకు విడివిడిలేఖల ద్వారా తెలుపుకొనవలయును

1 గడం జగన్నాథరెడ్డి
ప్రెసిడెంటు-టీఏ ప్రమోటరు
ఇండియన్ ఫూడ్ ప్రాడక్ట్సుఇండస్ట్రీ
8-8-285 హిమాయత్‌నగర్, హైదరాబాద్-29

2 కంచర్ల కేశవరావు
ప్రెసిడెంటు-టీఏ ప్రమోటరు
విజయలక్ష్మి విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్
పాలు నెం-1 అర్బన్‌స్టేట్ కాలనీ, నిజాంపేట్ హైదరాబాద్

3 గడ్డం నర్సారెడ్డి
ప్రెసిడెంటు-టీఏ

KALPANA
THEATRE DELUXE
4, 5, 6 తారీఖులు
ఉదయం 11.30 గంటలకు
మొదటిసారి ఉదయం ఆట
ఉమాసుందరి
అం: ఎన్. టి. రామారావు శ్రీరంజని, జానకి, భానుమతి, నాగయ్య

విజయవంతమైన 4వసంయుక్తవారం
రోజూ 3 ఆటలు: 3.00 6.30 9.30.
శ్రీ వేంకటేశ్వర ఆర్ట్ థియేటర్స్ సమర్పించు
మేరీమాత
(తమిళ డబ్బింగ్)

వెంకటేశ్వర అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
శ్రీ అరణికిరామ ఫిల్మ్స్ రిలీజ్

26వ సంయుక్త వారం

సంగీత దర్శకుడు ఎం. వి. రామన్
సంగీతం: శంకర్ జైకిషన్
పొరాడమాడి మధుబాల సునీల్ దత్
ప్రాణ్ జాన్సీ రెడ్డి జాగిరార్ రాజ్
మోహన్ అపాపారీక్ కమలాలక్ష్మి
రోజూ 3 ఆటలు
ప్యాలస్ శాంతి సంగం
హైదరాబాద్ సికింద్రాబాద్
సుధ అజంత నోబుల్
హైదరాబాద్ సికింద్రాబాద్
3 6 9

నేడే చూడండి
మధుబాల నటించిన తుది చిత్రం మీకు వినోదాన్నిస్తుంది
అత్యుత్తమ వినోదమిచ్చే చిత్రం
రమా పిక్చర్స్ (మద్రాసు) సమర్పించు
జ్వాలా
(తమిళ డబ్బింగ్)

నిర్మాత దర్శకుడు ఎం. వి. రామన్
సంగీతం: శంకర్ జైకిషన్
పొరాడమాడి మధుబాల సునీల్ దత్
ప్రాణ్ జాన్సీ రెడ్డి జాగిరార్ రాజ్
మోహన్ అపాపారీక్ కమలాలక్ష్మి
రోజూ 3 ఆటలు
ప్యాలస్ శాంతి సంగం
హైదరాబాద్ సికింద్రాబాద్
సుధ అజంత నోబుల్
హైదరాబాద్ సికింద్రాబాద్
3 6 9

రహస్య
4, 5, 6 తారీఖులు
ఉదయం 10.30 గం.
సుడిగుండాలు
అం: ఎ. నాగేశ్వరరావు, గుమ్మడి, నటకిన్నర, పద్మనాభం, జి. నరసరాజు

నేడే చూడండి
విజయవాడ
"జగదేకవీరుని కథ"
(కలర్ చిత్రం)
ఎన్. టి. రామారావు, శ్రీదేవి, జయలలిత, గిరిజ
సాగర్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు 2.15 6.00, 9.30

సుదర్శన్ - ఎయిర్ కూలర్ హైదరాబాద్
4, 5, 6 తారీఖులు
ఉదయం 11.30 గంటకు
"రుచి మనిషి"
(కలర్ చిత్రం)
అం: ఎన్. టి. రామారావు, జమున, జగ్గయ్య, గుమ్మడి, పద్మనాభం, గీతాంజలి
శ్రీకాకుళం ప్రత్యేక తరువాత 60 వారాలు

లత (ఎయిర్ కూల్డ్)
(కాచిగూడ)
4, 5, 6 తారీఖులు
ఉదయం 11.30 గం.
శ్రీకృష్ణ తులాభారం
అం: ఎన్. టి. రామారావు, జమున, అంజలి దేవి, కృష్ణకుమారి, మోహన్
రేటు: 1.80, 1.30, 1.00, 0.50

సుధ - గాజులరామారం
4, 5, 6 తారీఖులు
ఉదయం 10.30 గం. కు.
రుణానుబంధం
అం: ఎ. నాగేశ్వరరావు, అంజలి, గుమ్మడి, శోభన్ బాబు, గిరిజ

బాలాజీ - మల్కాజిగిరి
4, 5, 6 తారీఖులు
ఉదయం 11.00 గం
తల్లి ప్రేమ
అం: ఎన్. టి. రామారావు, సావిత్రి, రామ్మోహన్, కాంచన

అప్సర - లాలాగూడ
4, 5, 6 తారీఖులు
ఉదయం 11.30 గంటలకు
వింత కాపురం
అం: కృష్ణ, కాంచన, పద్మనాభం, రమాప్రభ, నాగభూషణం

నేడే చూడండి

అప్సర - లాలాగూడ
రోజూ 3 ఆటలు: 2.30 6.15 9.30 గం

Published by K. R. Pattabhiram B.A. for the Proprietor of the Deccan Chronicle Press 56, Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher K. R. Nandgopal L.M.P.C. Editor: Gora Sastry

బంగాదేశ్‌ను గుర్తించాలని కోరుతూ లండన్‌లో ప్రదర్శన

లండన్, జనవరి 3 (రాయిటర్)

బంగ్లాదేశ్‌కు మద్దతుగా లండన్‌లోని హైడ్‌పార్క్‌లో సుమారు వేయి మంది ప్రజలు ప్రదర్శన జరిపారు.

"నేను బంగ్లాదేశ్‌ను గుర్తిస్తున్నాను" అన్న నినాదాలు రాసిన బ్యాడ్జీలను వారిలో అనేకమంది ధరించారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించవలసిన పి అనేకమంది వక్తలు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఆ దేశ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈనెలలో జరుగనున్న సభ సమావేశాలు తిరిగి ప్రారంభమైనవెంటనే బంగ్లాదేశ్ గుర్తింపునకై 100 మందికిపైగా అన్ని పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులు ప్రధానికి ఒక విజ్ఞాపన పత్రం సమర్పిస్తారని మజీ కార్మికమంత్రి జాన్ స్టోన్ హౌస్ తెలిపారు.

స్టోన్‌హౌస్ రెండువారాల క్రితం ఢాకా తుండర్మించివచ్చారు.

శాంతియుత పద్ధతులకు కొంతసేపుమందర పాకిస్తానీయులు లొంగాలని సరిహద్దున ఉన్న బంగ్లా దేశీయులు శరీరంలోనే తాను చూశానని ఆయన తెలిపారు.

రబీ పంటల రక్షణ కార్యక్రమం

వ్యవసాయశాఖ కార్యదర్శి ఎం. ఆర్. పాయ్ ప్రారంభం

హైదరాబాద్, జనవరి 3 (పి.టి.ఐ.)

రాష్ట్రంలోరబీపంటలకుతెగుళ్ళురోకకుండా నివారించే కార్యక్రమానికి వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం. ఆర్. పాయ్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని 6 లక్షల 60 వేల హెక్టార్ల భూమిలో వరిసాగుకు అవసరమైన సహాయాన్ని అందించే ప్రయత్నం నిరాటంకంగా సాగుతోంది. సాధారణంగా రబీ పంటలలో 7 లక్షల 60 వేల హెక్టార్ల భూమిలో వరి సేద్యం జరుగుతోంది. బంగ్లాదేశ్‌కు అవసరమైన బియ్యాన్ని సరఫరా చేసే నిమిత్తమైన వరి సేద్యాన్ని ఉన్నతంగా చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం పథకం వేసింది. దానిని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలను తీసుకుంటున్నది. వరిని, నూనెగింజల ఉత్పత్తిని పెంచడానికికూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ మహ్మదీఖాన్, రుద్రీఖాన్, వ్యవసాయ కేంద్రం ప్రిన్సిపాల్ సి. శ్రీనివాసన్ ఈ సమావేశంలో ప్రసంగించారు.

భారత సైనికదళాల ప్రశంసనీయమైన శక్తి సామర్థ్యాలు

ఒరిస్సా గవర్నర్ ప్రశంసలు

భువనేశ్వర్, జనవరి 3 (యు. ఎన్. ఐ)

స్వతంత్ర బంగ్లాదేశ్ అవతరణను ఒరిస్సా గవర్నర్ భగీంద్రసింగ్ నేడు అభినందించారు. ఒరిస్సా రాజధాని నగరాన్ని ప్రారంభిస్తూ శ్రీ సింగ్ బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో భారత సాయుధ దళాలు నిర్వహించిన పాత్రను ప్రదర్శించిన శక్తి సామర్థ్యాలను ప్రశంసించారు. పాకిస్తాన్ సైనికులు లొంగిపోవడం తేలికగా సాధ్యమైనదని, వారిపై విజయాన్ని సాధించి సంతోషం అయిన భారత సైన్యాన్ని అభినందించారు. దేశం అభివృద్ధిపథంలో పయనించిందని విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

నిక్సన్ పర్యటనకు సన్నాహక బృందం పెకింగ్ చేరిక

పెకింగ్, జనవరి 3 (రాయిటర్)

వచ్చే నెల ప్రెసిడెంట్ నిక్సన్ చైనా పర్యటనకు సంబంధించి తుది ఏర్పాట్లు చేయడంకోసం 31 మంది సభ్యులకల అమెరికాఅధికారుల బృందం నేడు యిక్కడకు వచ్చినది.

"నవంబరులోగానే సేనల ఉపసంహరణకు అవకాశం"

నిక్సన్ ప్రకటన: అమెరికా అధ్యక్షపదవికి మళ్ళీ పోటీచేసే సంకల్పం ఉన్నదని వివరణ

వాషింగ్టన్, జనవరి 3 (రాయిటర్)

అమెరికా అధ్యక్షపదవికి మళ్ళీ పోటీచేసే సంకల్పం ఉన్నట్లు నిక్సన్ తెలిపారు. ఆ పని కల నిజం యాసకి వియత్నామ్‌నుండి సేనల ఉపసంహరణ కార్యక్రమం పూర్తి కాగల అవకాశం ఉన్నదని నిక్సన్ చెప్పారు.

వియత్నామ్‌నుండి పరిణత అధిక సంఖ్యలో సేనలను ఉపసంహరించకొనడానికి సంబంధించిన కార్యక్రమాన్ని ఈ నెల ఉత్తరార్థంలో ప్రకటించగలనని ఆశిస్తున్నట్లుకూడా గురువారం రాత్రి టెలివిజన్‌లో ప్రసంగిస్తూ ఆయన చెప్పారు.

నవంబరులో అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగేనాటికి లేదా అంతకు ముందే యుద్ధంలో అమెరికా ప్రమేయం లేకుండా పోతుందా అని పత్రికలవారు అడిగినప్పుడు సమస్యపై అది ఆధారపడి ఉంటుందని నిక్సన్ సమాధానం మిచ్చారు.

అయుధ్ధవిరమణ సమస్యపై చైనాతో ఈవారం చర్చలు జరిపారు. వచ్చే నెల పెకింగ్ సమావేశాలలోకూడా చర్చలు జరుగగలవని ఆయన అన్నారు.

ఇజ్రాయిల్‌కు యుద్ధవిమానాల సరఫరా చేయడానికి నూతన పాయింట్ సిద్ధమవుతోందని అడిగినప్పుడు నిక్సన్ సమాధానం చెప్పారు.

ఇజ్రాయిల్‌కు యుద్ధవిమానాల సరఫరా చేయడానికి నూతన పాయింట్ సిద్ధమవుతోందని అడిగినప్పుడు నిక్సన్ సమాధానం చెప్పారు.

అధ్యక్ష పదవికి తిరిగి పోటీచేసే విషయం గురించి ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇండియా సోవియట్ అధీనంలోకి వెళ్ళే అవకాశం లేదు

గాల్‌బ్రైత్ ప్రకటన,

న్యూఢిల్లీ, జనవరి 3 (యు.ఎన్.ఐ)

తూర్పు బెంగాల్‌లో పాక్ సైనికులు హత్యాకాండకు తలపడినందే అమెరికా పాకిస్తాన్‌కు సహాయం రద్దుచేసి ఉండవలసినదని భారతదేశంలో అమెరికా మాజీ రాయబారి జాన్‌గాల్‌బ్రైత్ అన్నారు.

పోలియటి యూనియన్‌తో భారతదేశం సని హిత సంబంధాలవల్ల తాను కలత చెందినట్లేదని ఆయన అన్నారు. ఎంతో కాలంపాటు విదేశీ ఆధిపత్యంలో ఉన్న భారతదేశం సోవియట్ అధీనంలోకి వెళ్ళేందుకు అవకాశాలు లేవని ఆయన అన్నారు.

భూకమతాలు, పట్టణ ఆస్తులపై ఏకరీతిలో పరిమితుల విధింపు

కేంద్రానికి మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అభ్యర్థన

బొంబాయి, జనవరి 3 (యు.ఎన్.ఐ)

కేంద్ర భూసంస్కరణల కమిటీ సిఫారసుల ప్రాతిపదికగా భూకమతాల గరిష్ఠ పరిమితిని 1970 నవంబర్ 31వ తేదీ నుండి అమలులోనికివచ్చేవిధంగా నిర్ణయించవలసిందని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఒక తీర్మానంలో కోరింది. భూకమతాల గరిష్ఠ పరిమితిని నిర్మూలన కారణం నిర్ణయించబడుతున్నారో దానికి సంబంధించిన ఆదాయం పరిమితిని సమాన రీతిలో నిర్ణయించాల